

నేటి దర్శిని తెలుగు దిన పత్రిక లో ప్రకటనల కోసం సంప్రదించగలరు.
సెల్ : 94920 33365



# నేటి దర్శిని

WWW.NETIDARSHINI.COM

RNI NO: TGTEL/25/A0471

తెలుగు దిన పత్రిక


సత్య శోధనే మా లక్ష్యం...

రంగారెడ్డి శనివారం 12-09-2026 సంపుటి: 02 సంచిక : 133 వెల: 2 రూ పేజీలు :08 సంపాదకులు: కట్ట హిమ పావని

Ranga Reddy Saturday, 12-09-2026 Volume :02 Issue: 133 RS: 2 Pages:08 Editor : Katta HimaPavani



రిపోర్టర్లు కావలెను




జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి దర్శిని ఆహ్వానం పలుకుతుంది. తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

Contact Number 9059328777


## విబేధాలు పరిష్కరించుకుందాం

- జిన్‌పింగ్ ఇండియా టూర్ వేళ బీజింగ్ పిలుపు
- బ్రిక్స్ సమ్మిట్ కోసం భారత్‌కు చైనా అధ్యక్షుడు
- నేడు ప్రధాని మోడీతో ద్వైపాక్షిక సమావేశం
- బ్రిక్స్ గ్లోబల్ సౌత్‌కు కీలక వేదికగా మారిందన్న చైనా
- ఏడేండ్ల తర్వాత భారత్‌కు వస్తున్న చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్




02

## మరో ఉద్యమానికి బీఆర్ఎస్ సన్నద్ధం

రాష్ట్ర వ్యాప్త ఆందోళనలకు సమాయత్తం

- సాగునీటి ప్రాజెక్టుల వారీగా ఉద్యమాలు
- హామీలు అమలు చేసే వరకు కాంగ్రెస్‌పై పోరాటాలు
- ఫీజురియంబర్స్ మెంట్, 22ఏ, రైతాంగ సమస్యలే కీలకం
- కాంగ్రెస్ డిక్లరేషన్లు ప్రకటించిన ప్రాంతాల్లోనే బహిరంగ సభలు
- రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో దిశా నిర్దేశం చేయనున్న గులాబీ దళపతి కేసీఆర్

హైదరాబాద్,

రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలే లక్ష్యంగా, ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా బీఆర్ఎస్ మరో ఉద్యమానికి సిద్ధం అవుతున్నది. రాష్ట్రవ్యాప్త ఆందోళనలతో పాటు క్షేత్ర స్థాయి పోరాటాలకు ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తున్నది. రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో మాట్లాడే అవకాశాలు లేకుండా ప్రభుత్వం చేసిన దాడులు, సస్పెండ్ అంశాలను తీవ్రంగా పరిగణిస్తూ పోరాటాలకు సన్నద్ధం అవుతోంది. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు, 13 డిక్లరేషన్లలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రజాక్షేత్రంలోకి బీఆర్ఎస్ వెళ్లనుంది. కాంగ్రెస్ డిక్లరేషన్లు ప్రకటించిన ప్రాంతాల్లోనే బహిరంగ సభలు ఏర్పాటు చేసి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు ఉద్యమ ఎజెండాను బీఆర్ఎస్ రూపకల్పన చేస్తున్నది. గులాబీ అధినేత కేసీఆర్ తలపెట్టిన కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు సందర్శన -మిగతా 2 లో






## 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న మోదీ

- సెప్టెంబర్ 17న ప్రతి ఇంటా దీపాలు వెలిగించాలి
- అక్టోబర్ 17 వరకు సేవా సంకల్ప్ అభియాన్
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబర్ 11,(నేటి దర్శిని)

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల సుదీర్ఘ ప్రజాసేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని తెలంగాణ వ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు వెల్లడించారు. ప్రజలకు సేవ చేయడం ద్వారా మరింత చేరువ కావడం, అలాగే పార్టీ కార్యకర్తల్లో సేవా భావాన్ని పెంపొందించడమే ఈ అభియాన్ ప్రధాన ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. -మిగతా 2 లో




02


## దేశవ్యాప్తంగా నిలిచిన బ్యాంకింగ్ సేవలు

- 5 రోజుల పనిదినాల కోసం బ్యాంకు ఉద్యోగుల సమ్మె
- బ్రాంచ్‌లు మూత.. క్యాష్ డిపాజిట్లు, విత్‌డ్రాల్స్ బంద్
- నిలిచిపోయిన చెక్కు క్లియరెన్సులు
- సమ్మెలో ఉద్యోగులతో పాటు అధికారులు
- పీఎస్‌బీల్లో సుమారు 8 లక్షల మంది సిబ్బంది
- రూ.4 లక్షల కోట్ల విలువైన చెక్కులు పెండింగ్‌లో
- ట్రెజరీ కార్యకలాపాలు సైతం నిలిపివేత
- కొన్ని రాష్ట్రాల్లో ఏటీఎంలలో నిండుకున్న నగదు
- హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ, యాక్సిస్ బ్యాంకుల్లో కొనసాగిన సేవలు
- డిజిటల్ బ్యాంకింగ్, యూపీఐ సేవలకు అంతరాయం లేదు
- ప్రతి శనివారం సెలవు ఇవ్వాలని ఉద్యోగ సంఘాల డిమాండ్
- సోమవారం నుంచి శుక్రవారం వరకు అదనంగా 40 నిమిషాల పని

## ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో బ్రిక్స్ దూకుడు

- భారత్‌కు పెరుగుతున్న ప్రాధాన్యం
- 4 దేశాలతో మొదలైన కూటమి.. నేడు 21 దేశాల కుటుంబంగా విస్తరణ
- ప్రపంచ జనాభాలో దాదాపు సగం
- ప్రపంచ వాణిజ్యంలో నాలుగో వంతు వాటా
- వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికతలో సహకారానికి కొత్త అవకాశాలు
- బ్రిక్స్ ద్వారా ప్రపంచానికి భారత్ చేరువవుతోందన్న ప్రధాని మోడీ

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో బ్రిక్స్ కూటమి దూసుకెళ్తోంది. 4 దేశాలతో మొదలైన ఈ వేదిక నేడు 21 దేశాల కుటుంబంగా విస్తరించి.. ప్రపంచ జనాభాలో దాదాపు సగానికి, ప్రపంచ ఎగుమతుల్లో 24 శాతం వాటాకు ప్రతినిధిగా నిలిచింది. ఈ నేపథ్యంలో వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత, సరఫరా గొలుసుల రంగాల్లో భారత్‌కు కొత్త అవకాశాలు తెరుచుకుంటున్నాయని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు.




02



02

## భూకంపాన్ని సృష్టించిన ఇజ్రాయెల్..

- హెజ్బొల్లా టన్నెల్‌పై ఇజ్రాయెల్ దాడి.. 4.1 తీవ్రతతో భూకంపం
- బాంబుల తీవ్రతతో చుట్టుపక్కల ప్రాంతాల్లో భారీ ప్రకంపనలు
- భూకంపంగా నమోదైన ప్రకంపనలు.. 4.1 తీవ్రతగా గుర్తింపు
- దక్షిణ లెబనాన్‌లోని పలు ప్రాంతాల్లో ప్రకంపనల ప్రభావం
- అలి అల్ తాహెర్ రిడ్జ్‌లో హెజ్బొల్లా స్థావరంపై దాడి
- భారీ దాడితో టన్నెల్ పూర్తిగా కూల్చివేత
- దాడిని ధ్రువీకరించిన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు
- ఇరాన్ నిధులతో నిర్మించిన స్థావరాలను ధ్వంసం చేశామన్న ఇజ్రాయెల్



## కులగణన ఒక 'ఎక్స్‌రే'

- తెలంగాణ కులగణన సర్వే దేశానికే ఆదర్శం
- జనగణనలో కులగణనను తప్పనిసరిగా చేర్చాలి
- కులగణన చేద్దామా? వద్దా? బీజేపీ సూటిగా చెప్పాలి
- కులగణనతోనే బలహీన వర్గాలకు న్యాయం..
- దేశ సంపద సమాన పంపిణీకి మార్గం
- తెలంగాణ తరహాలో దేశవ్యాప్తంగా సర్వే చేయాలి
- వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని అవుతారు
- అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్, సెప్టెంబర్ 11,(నేటి దర్శిని)

దేశంలో సామాజిక అసమానతలను తొలగించి బలహీన వర్గాలకు న్యాయం చేయాలంటే జనగణనలో కులగణనను తప్పనిసరిగా చేర్చాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. కులగణన చేద్దామా? వద్దా? అనే విషయాన్ని బీజేపీ సభ్యులు సూటిగా చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక, రాజకీయ సర్వే ను దేశానికి ఆదర్శంగా తీసుకుని, దేశవ్యాప్తంగా కూడా ఇలాంటి సమగ్ర సర్వే నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో జనగణన, కులగణన అంశంపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ.. కులగణన అనేది కులాలకు, రాజకీయ పార్టీలకు సంబంధించిన అంశం కాదని, సమాజ శ్రేయస్సుకు సంబంధించిన విషయమని పేర్కొన్నారు. సమాజంలో -మిగతా 2 లో

## పాలిటెక్నిక్‌లను ప్రైవేటీకరించం


సాంకేతిక విద్యకు పరిశ్రమల అనుసంధానం

- జీఓ 97పై అపోహలుంటే సవరణలు చేస్తాం
- స్కిల్ యూనివర్సిటీకి ఏఐసిటిఇ అనుమతి తెస్తాం
- విద్యార్థులు రాజకీయ నాయకుల ఉచ్చులో పడొద్దు
- అర్హత గల కాలేజీలకే ఫీజు రీయింబర్స్మెంట్
- విద్యార్థి ముఖ గుర్తింపు హాజరు ప్రాతిపదికన చెల్లింపు
- విద్యా రంగానికి బడ్జెట్ కేటాయింపులు పెంచుతున్నాం
- అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్: సెప్టెంబర్ 11,(నేటి దర్శిని)

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను ప్రైవేటుపరం చేసే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటివరకు ప్రభుత్వ ఆధీనంలో ఏ విధంగా ఉన్నాయో.. ఇకపై కూడా అలాగే కొనసాగుతాయని తెలిపారు. సాంకేతిక విద్యను పరిశ్రమల అవసరాలకు అనుసంధానం చేసి, విద్యార్థులకు ఆధునిక నైపుణ్యాలు, మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతోనే పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా యూనివర్సిటీ పరిధిలోకి తీసుకువస్తున్నట్లు చెప్పారు. ఈ నిర్ణయంపై విద్యార్థుల్లో ఉన్న అపోహలను తొలగిస్తామని, జీఓ 97లో ఏవైనా సవరణలు అవసరమైతే చేస్తామని వెల్లడించారు. రాష్ట్ర శాసనసభలో తెలంగాణ విద్యా విధానంపై జరిగిన చర్చ సందర్భంగా సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు సీఎం రేవంత్ రెడ్డి సమాధానంగా సుదీర్ఘంగా ప్రసంగించారు. జెన్యూన్ కాలేజీలకే ఫీజు రీయింబర్స్మెంట్ చేస్తామని, విద్యార్థుల -మిగతా 2 లో






02

## బ్రిక్స్‌దే పైచేయి..

- ప్రపంచ జీడీపీలో బ్రిక్స్ వాటా దాదాపు 40 శాతమన్న పుతిన్
- జీ7 దేశాల ఆర్థిక వాటా 29 శాతానికే పరిమితమైందని వ్యాఖ్య
- ప్రపంచ ఆర్థిక నాయకత్వంలో మార్పులు అనివార్యమన్న రష్యా అధ్యక్షుడు
- బ్రిక్స్‌ను ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక కూటమిగా అభివర్ణించిన పుతిన్
- పాశ్చాత్య దేశాలు పోటీదారులను బలహీనపరుస్తున్నాయని ఆరోపణ
- రష్యాపై 30 వేలకుపైగా ఆంక్షలు విధించారన్న పుతిన్
- ఆంక్షలున్నా రష్యా ఆర్థిక వృద్ధి కొనసాగుతోందని వెల్లడి
- మోదీ--పుతిన్ భేటీలో ఉక్రెయిన్ సంక్షోభం, ద్వైపాక్షిక అంశాలపై చర్చ

# భూకంపాన్ని సృష్టించిన ఇజ్రాయెల్..

**-హెజ్బొల్లా టన్నెల్‌పై ఇజ్రాయెల్ దాడి.. 4.1 తీవ్రతతో భూకంపం**
**-బాంబుల తీవ్రతతో చుట్టుపక్కల ప్రాంతాల్లో భారీ ప్రకంపనలు**
**-భూకంపంగా నమోదైన ప్రకంపనలు.. 4.1 తీవ్రతగా గుర్తింపు**
**-దక్షిణ లెబనాన్‌లోని పలు ప్రాంతాల్లో ప్రకంపనల ప్రభావం**
**-అలి అల్ తాహెర్ రిడ్జ్‌లో హెజ్బొల్లా స్థావరంపై దాడి**
**-భారీ దాడితో టన్నెల్ పూర్తిగా కూల్చివేత**
**-దాడిని ధ్రువీకరించిన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు**
**-ఇరాన్ నిధులతో నిర్మించిన స్థావరాలను ధ్వంసం చేశామన్న ఇజ్రాయెల్**



నేటి టెక్నాలజీ యుగంలో బాంబు దాడులు ఎంత తీవ్రంగా ఉంటాయో చెప్పేందుకు ఈ దాడి ఒక ఉదాహరణ. లెబనాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడి.. ఏకంగా భారీ భూంకపాన్ని సృష్టించింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్ని లెబనాన్ న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. భూకంప తీవ్రత 4.1గా నమోదైనట్లు అమెరికాకు చెందిన జియోలాజికల్ సర్వే సంస్థ వెల్లడించింది.లెబనాన్‌లో హెజ్బొల్లా ఉగ్ర సంస్థకు చెందిన స్థావరాలు ఉన్న సంగతి తెలిసిందే. వీటిపై ఇజ్రాయెల్ దాడులు చేస్తోంది. తాజాగా అలి అల్ తాహెర్ రిడ్జ్ ప్రాంతంలోని హెజ్బొల్లాకు చెందిన ఒక టన్నెల్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడికి పాల్పడింది. ఈ భారీ దాడితో ఆ టన్నెల్ కూలిపోయింది. ఇదే సమయంలో బాంబు తీవ్రత కారణంగా చుట్టుపక్కల ప్రకంపనలు వచ్చాయి. దీని కారణంగా స్థానికంగా భూకంపం నమోదైంది. ఈ భూకంపం తీవ్రత 4.1గా ఉన్నట్లు అమెరికా సంస్థ తెలిపింది.దక్షిణ లెబనాన్‌లోని నబాతే సహా అనేక ప్రాంతాల్లో ప్రకంపనలు కనిపించినట్లు వెల్లడించింది. లెబనాన్‌పై జరిపిన ఈ దాడిని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, రక్షణ శాఖ మంత్రి ఇజ్రాయెల్ కట్జ్ కూడా అంగీకరించారు. దశాబ్దాల క్రితం ఇరాన్ నిధులతో నిర్మించిన తీవ్రవాద స్థావరాల్ని ధ్వంసం చేసినట్లు వారు ప్రకటించారు. ఈ ప్రాంతంపై పట్టు సాధించినట్లు చెప్పారు. దీనికి సంబంధించిన వీడియో కూడా విడుదలైంది.

# బ్రిక్స్‌దే పైచేయి..



న్యూఢిల్లీ,
ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో బ్రిక్స్ దేశాల ప్రాధాన్యం వేగంగా పెరుగుతోందని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. ప్రపంచ జీడీపీలో బ్రిక్స్ దేశాల వాటా దాదాపు 40 శాతానికి చేరగా.. జీ7 దేశాల వాటా 29 శాతానికే పరిమితమైందని తెలిపారు. ప్రపంచ ఆర్థిక నాయకత్వంలో మార్పులు అనివార్యమని పేర్కొన్నారు.న్యూఢిల్లీలో జరిగిన బ్రిక్స్ వ్యాపార సదస్సులో పుతిన్ మాట్లాడుతూ.. బ్రిక్స్‌ను ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక కూటమిగా అభివర్ణించారు. భారత్ సహా సభ్య దేశాల ఆర్థిక ప్రభావం పెరుగుతోందని, వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతిక రంగాల్లో సహకారాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పాశ్చాత్య దేశాలు పోటీదారులను బలహీనపరిచేందుకు ఆంక్షలను ఉపయోగిస్తున్నాయని ఆరోపించారు. రష్యాపై 30 వేలకుపైగా ఆంక్షలు విధించినప్పటికీ తమ దేశ ఆర్థిక వృద్ధి కొనసాగుతోందని తెలిపారు.

మోదీ--పుతిన్ భేటీ

బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, పుతిన్ దాదాపు 45 నిమిషాలపాటు సమావేశమయ్యారు. ఉక్రెయిన్ సంక్షోభం, భారత్--రష్యా ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు. ఉక్రెయిన్ సమస్యకు చర్చలు, దౌత్యమే ఏకైక మార్గమని మోదీ పునరుద్ఘాటించారు. రక్షణ, ఇంధనం, వాణిజ్యం, అంతరిక్షం, సాంకేతిక రంగాల్లో సహకారాన్ని మరింత విస్తరించడంపైనా ఇరువురు నేతలు చర్చించారు.

# విబేధాలు పరిష్కరించుకుందాం

**-జిన్‌పింగ్ ఇండియా టూర్ వేళ బీజింగ్ పిలుపు**
**-బ్రిక్స్ సమ్మిట్ కోసం భారత్‌కు చైనా అధ్యక్షుడు**
**-నేడు ప్రధాని మోదీతో ద్వైపాక్షిక సమావేశం**




**బీజింగ్**

బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు, ప్రధాని నరేంద్ర మోదీతో ద్వైపాక్షిక చర్చల కోసం చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భారత్‌కు రానున్న నేపథ్యంలో బీజింగ్ కీలక వ్యాఖ్యలు చేసింది. భారత్, చైనాలు తమ మధ్య ఉన్న విభేదాలను సరిగ్గా పరిష్కరించుకోవాలని చైనా విదేశాంగ శాఖ పిలుపునిచ్చింది. ఇరు దేశాల సంబంధాలను వ్యూహాత్మక, దీర్ఘకాలిక దృక్పథంతో ముందుకు తీసుకెళ్లాలని కోరింది. మోదీ--జిన్‌పింగ్ ద్వైపాక్షిక సమావేశంపై మీడియా ప్రశ్నకు చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి మావో నింగ్ స్పందిస్తూ.. ఇరు దేశాల నాయకుల వ్యూహాత్మక మార్గదర్శకత్వంలో సంబంధాలను కొనసాగిస్తామని తెలిపారు. పొరుగు దేశాలతో స్నేహపూర్వక, పరస్పర సహకార సంబంధాలను కొనసాగించేందుకు భారత్‌తో కలిసి పనిచేయడానికి చైనా సిద్ధంగా ఉందన్నారు. కజాన్, టియాంజిన్‌లో జరిగిన సమావేశాల తర్వాత వరుసగా మూడో ఏడాది ఇరువురు నేతలు భేటీ కానున్నారని పేర్కొన్నారు.

బ్రిక్స్ కీలక వేదిక

వర్ధమాన ఆర్థిక వ్యవస్థలు, అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య ఐక్యత, సహకారానికి బ్రిక్స్ కీలక వేదికగా మారిందని మావో నింగ్ అన్నారు. బహుళపక్షవాదం, న్యాయం, సమ్మిళితత్వం, ఉమ్మడి అభివృద్ధికి బ్రిక్స్ కట్టుబడి ఉందని తెలిపారు. గ్లోబల్ సౌత్‌లో బ్రిక్స్ కీలక శక్తిగా ఎదుగుతోందని పేర్కొన్నారు.

ఏడేళ్ల తర్వాత భారత్‌కు


జిన్‌పింగ్ చివరిసారిగా 2019లో భారత్‌కు వచ్చారు. చెన్నై సమీపంలోని మామల్లపురంలో ప్రధాని మోదీతో అనధికారిక సమావేశంలో పాల్గొన్నారు. 2020లో గల్వాన్ ఘర్షణల తర్వాత భారత్--చైనా సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో ఏడేళ్ల తర్వాత జిన్‌పింగ్ భారత్‌కు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న మోదీ

మొదటి తరువాయి

అభియాన్ ఆరంభ రోజైన సెప్టెంబర్ 17న 'ఆశీర్వాద్ కా దియా' పేరిట రాష్ట్రంలోని ప్రతి ఇంట్లో దీపాలు వెలిగించి ప్రధానమంత్రికి శుభాకాంక్షలు తెలియజేయాలని రాంచందర్ రావు పార్టీ శ్రేణులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. నెల రోజుల పాటు సాగే ఈ ఉత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరాలు, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలు, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వివరించారు. మోదీ పాలనలో జన్‌ధన్ యోజన, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) ద్వారా పేదలను నేరుగా బ్యాంకింగ్ వ్యవస్థతో అనుసంధానించి సంక్షేమ ఫలాలను పూర్తి పారదర్శకంగా అందిస్తున్నామని ఆయన తెలిపారు. యూపీఐ, డిజిటల్ చెల్లింపుల విప్లవంతో భారత్ ప్రపంచ డిజిటల్ పేమెంట్ రంగంలో అగ్రగామిగా నిలిచిందన్నారు. పీఎం విశ్వకర్మ, పీఎం స్వనిధి, ముద్ర రుణాల ద్వారా చేతివృత్తిదారులు, వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులకు ఆర్థిక చేయూతనిస్తున్నామని గుర్తుచేశారు. ఈ క్రమంలోనే 'మేరే సప్నో కా భారత్', 'సేవా కీ కహానీ', 'సేవా జ్యోతి కలశ్ యాత్ర', 'సుశాసన్ సేవా సంవాద్' వంటి పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, మోదీ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేస్తామని పేర్కొన్నారు.

# దేశవ్యాప్తంగా నిలిచిన బ్యాంకింగ్ సేవలు




**న్యూఢిల్లీ:**
దేశవ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగుల సమ్మెతో బ్యాంకింగ్ సేవలు నిలిచిపోయాయి. వారానికి ఐదు రోజుల పనిదినాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ యూఎఫ్‌బీయూ ఆధ్వర్యంలో ఉద్యోగులు ఆందోళన చేస్తున్నారు. దీంతో పలు ప్రభుత్వ బ్యాంకుల్లో బ్రాంచ్ కార్యకలాపాలు, నగదు లావాదేవీలు, చెక్కు క్లియరెన్సులు నిలిచిపోయాయి. అయితే హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ, యాక్సిస్ వంటి ప్రైవేట్ బ్యాంకుల్లో సేవలు కొనసాగుతున్నాయి. డిజిటల్ బ్యాంకింగ్, యూపీఐ సేవలు యథావిధిగా పనిచేస్తున్నాయి.

# ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో బ్రిక్స్ దూకుడు

**-భారత్‌కు పెరుగుతున్న ప్రాధాన్యం**
**-4 దేశాలతో మొదలైన కూటమి.. నేడు 21 దేశాల కుటుంబంగా విస్తరణ**
**-ప్రపంచ జనాభాలో దాదాపు సగం**
**-ప్రపంచ వాణిజ్యంలో నాలుగో వంతు వాటా**
**-వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికతలో సహకారానికి కొత్త అవకాశాలు**
**--బ్రిక్స్ ద్వారా ప్రపంచానికి భారత్ చేరువవుతోందన్న ప్రధాని మోదీ**




లిన్యూఢిల్లీ:లి ప్రపంచ రాజకీయ, ఆర్థిక వ్యవస్థలో అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రాధాన్యం పెరుగుతున్న వేళ.. బ్రిక్స్ వేదికపై భారత్ తన స్వరాన్ని మరింత బలంగా వినిపిస్తోంది. న్యూఢిల్లీలో జరుగుతున్న బ్రిక్స్ సమావేశాల సందర్భంగా శు క్రవారం నిర్వహించిన బ్రిక్స్ బిజినెస్ ఫోరంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో బ్రిక్స్ దేశాల పాత్ర, భారత్ సాధిస్తున్న ఆర్థిక ప్రగతి, వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత, సరఫరా గొలుసు వంటి అంశాలను ఆయన ప్రస్తావించారు. బ్రిక్స్ కేవలం ఒక అంతర్జాతీయ కూటమి కాదని.. ప్రపంచంలోని అభివృద్ధి చెందుతున్న దేశాల ఆకాంక్షలకు ప్రతినిధిగా నిలుస్తోందని మోడీ స్పష్టం చేశారు. ప్రస్తుతం విస్తరించిన బ్రిక్స్ కుటుంబం ప్రపంచ జనాభాలో దాదాపు సగానికి ప్రాతినిధ్యం వహిస్తోందని ఆయన పేర్కొన్నారు. బ్రిక్స్ ప్రాధాన్యాన్ని ప్రధాని మోడీ తన ప్రసంగంలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. 2006లో బ్రెజిల్, రష్యా, భారత్, చైనా దేశాలతో ప్రారంభమైన ఈ ఆలోచన.. తర్వాత దక్షిణాఫ్రికా చేరికతో బ్రిక్స్ గా మారింది. 2024 నుంచి ఈ కూటమి మరింత విస్తరించింది. ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, యూఏఈ వంటి దేశాలు సభ్యులుగా చేరగా, 2025లో ఇండోనేషియా కూడా పూర్తి సభ్యత్వం పొందింది. ప్రస్తుతం 11 పూర్తి సభ్య దేశాలతో పాటు 10 భాగస్వామ్య దేశాలతో విస్తరించిన కుటుంబంగా బ్రిక్స్ ఎదిగింది. అందుకే మోడీ దీనిని '21 దేశాల కుటుంబం'గా అభివర్ణించారు. బ్రిక్స్ విస్తరణ వెనుక ఉన్న అసలు బలం దాని జనాభా, ఆర్థిక సామర్థ్యం. 11 సభ్య దేశాలు మాత్రమే కలిపినా ప్రపంచ జనాభాలో దాదాపు సగానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. కొనుగోలు శక్తి సమానత్వం (ప్రాా) ఆధారంగా ప్రపంచ జీడీపీలో సుమారు 40 శాతం వాటా బ్రిక్స్ దేశాలదే. ప్రపంచ వాణిజ్యంలోనూ ఈ దేశాల ప్రాధాన్యం వేగంగా పెరుగుతోంది. 2003లో బ్రిక్స్ దేశాల సరుకుల ఎగుమతులు సుమారు 900 బిలియన్ డాలర్లుగా ఉండగా.. 2024 నాటికి అవి దాదాపు 6 ట్రిలియన్ డాలర్లకు చేరాయి. ప్రపంచ ఎగుమతుల్లో బ్రిక్స్ వాటా కూడా దాదాపు రెట్టింపై 24 శాతానికి చేరిందని కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. భారత్‌కు బ్రిక్స్ కేవలం దౌత్య వేదిక కాదు. ఇది వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత, ఇంధన భద్రత, సరఫరా గొలుసులు, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ వంటి రంగాల్లో కొత్త అవకాశాలను సృష్టించే వేదికగా మారుతోంది. బ్రిక్స్ దేశాలతో భారత్ వాణిజ్యం కూడా గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా చైనా, రష్యా, యూఏఈ, ఇరాన్, బ్రెజిల్, దక్షిణాఫ్రికా వంటి దేశాలతో భారత్‌కు వాణిజ్య, ఇంధన, పెట్టుబడి సంబంధాలు ఉన్నాయి. మోడీ ప్రసంగంలోని ప్రధాన సందేశం కూడా ఇదే. బ్రిక్స్ ద్వారా భారత్ ప్రపంచంతో మరింత బలమైన ఆర్థిక అనుసంధానాన్ని ఏర్పరుచుకుంటోంది. భారతదేశం తన మార్కెట్, తయారీ సామర్థ్యం, డిజిటల్ మౌలిక వసతులు, స్టార్టప్ వ్యవస్థ, సాంకేతిక నైపుణ్యాలను బ్రిక్స్ దేశాలతో అనుసంధానించేందుకు ప్రయత్నిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, యుద్ధాలు, వాణిజ్య ఆంక్షలు, సుంకాలు, సరఫరా గొలుసుల అంతరాయాలు కొనసాగుతున్న సమయంలో బ్రిక్స్ దేశాల మధ్య వాణిజ్య సహకారం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. బ్రిక్స్ ఆర్థిక మంత్రులు, కేంద్ర బ్యాంకు గవర్నర్లు కూడా అంతర్జాతీయ ఆర్థిక సంస్థల్లో సంస్కరణలకు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి (×వీఖీ), ప్రపంచ బ్యాంకు వంటి సంస్థల్లో అభివృద్ధి చెందుతున్న దేశాలకు మరింత ప్రాతినిధ్యం ఉండాలని వారు కోరారు.

# కులగణన ఒక 'ఎక్స్‌రే'

మొదటి తరువాయి

నెలకొన్న అసమానతలను సరిచేయాలంటే ముందుగా వాటి తీవ్రతను, స్వభావాన్ని తెలుసుకోవాల్సి ఉంటుందని, అందుకు కులగణన ఎంతో కీలకమని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులపై సమగ్ర సర్వే నిర్వహించిందని భట్టి తెలిపారు. రాష్ట్రంలో ఏ కులానికి ఎంత జనాభా ఉంది, వారి వృత్తులు ఏమిటి, ఆర్థిక పరిస్థితి ఎలా ఉంది, ఎంతమంది చదువుకున్నారు, ఎంతమంది ఉద్యోగాల్లో ఉన్నారు, ఎంతమంది నిరుద్యోగులు, భూమి ఉన్నవారు ఎంతమంది, లేనివారు ఎంతమంది వంటి అనేక అంశాలను కూలంకషంగా సేకరించామని చెప్పారు. ప్లానింగ్ శాఖను పర్యవేక్షిస్తున్న డిప్యూటీ సీఎంగా తాను ప్రతిరోజూ ఈ ప్రక్రియను సమీక్షిస్తూ, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సర్వేను నిర్వహించామని తెలిపారు. తెలంగాణలో నిర్వహించిన ఈ సర్వే దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. సర్వే నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టినప్పుడు ప్రతిపక్ష సభ్యులు సైతం అభినందించారని గుర్తుచేశారు.

?దేశమంతా తెలంగాణ మోడల్ కావాలి తెలంగాణలో జరిగిన సర్వే తరహాలో దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి డిమాండ్ చేస్తోందని భట్టి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి పార్లమెంట్‌లోని వివిధ పార్టీల నాయకులతో పాటు ప్రధానమంత్రిని కూడా కలిసి దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించాలని విజ్ఞప్తి చేశారని చెప్పారు. మంత్రులు కూడా ఈ అంశంపై కేంద్రంపై ఒత్తిడి తెచ్చారని వివరించారు. అయినప్పటికీ కేంద్రం నుంచి ఆశించిన విధంగా స్పందన రాకపోవడంతో ఢిల్లీలో అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానించి సమావేశం నిర్వహించి, తెలంగాణలో అమలు చేసిన విధానాన్ని వివరించామని తెలిపారు. దేశవ్యాప్తంగా ఇదే తరహాలో కులగణన నిర్వహించాలని కోరామని చెప్పారు. ? జనగణన నిర్వహించే సమయంలోనే కులగణనను కూడా అందులో చేర్చుతామని అప్పట్లో కేంద్రం చెప్పిందని భట్టి గుర్తుచేశారు. అయితే ప్రస్తుతం జరుగుతున్న జనగణనలో కులగణనను చేర్చకపోవడం బాధాకరమన్నారు. ఇచ్చిన మాట ప్రకారం జనగణనలో కులగణనను చేర్చాలని డిమాండ్ చేశారు. కులగణన లేకుండా దేశంలోని బలహీన వర్గాల వాస్తవ పరిస్థితులను ఎలా గుర్తిస్తారని ప్రశ్నించారు. కులగణనను చేర్చకుండా ప్రజలను పక్కదోవ పట్టించడం సరికాదన్నారు. ?"కులగణన చేద్దామా? వద్దా? అనే విషయాన్ని బీజేపీ సభ్యులు సూటిగా చెప్పాలి. కులగణనకు అనుకూలమైతే సభ తరఫున కేంద్ర ప్రభుత్వానికి, ప్రధానమంత్రికి పిలుపునివ్వాలి. వ్యతిరేకమైతే అదే విషయాన్ని స్పష్టంగా చెప్పాలి" అని భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణలో సర్వే జరిగిన విషయాన్ని అసెంబ్లీలోనే అభినందించి, ఇప్పుడు దేశంలో ఎక్కడా కులగణన జరగలేదని చెప్పడం సరైన విధానం కాదన్నారు. తెలంగాణ మోడల్‌ను దేశవ్యాప్తంగా అమలు చేయాలని కోరుతున్నామని స్పష్టం చేశారు. సమాజంలో ఆస్తులు, వనరులు అందరికీ సమానంగా అందడం లేదని భట్టి పేర్కొన్నారు. ఈ అసమానతలను తొలగించాలంటే ముందుగా సమస్య ఎక్కడ ఉందో తెలుసుకోవాల్సి ఉంటుందని అన్నారు. "సమాజం ఆరోగ్యంగా లేకపోతే ముందుగా ఎక్స్‌రే తీయాలి. వ్యాధిని నిర్ధారించాలి. ఆ తర్వాతే చికిత్స చేయాలి. సమాజంలో ఉన్న అసమానతలను గుర్తించే ఎక్స్‌రేనే కులగణన" అని భట్టి అభివర్ణించారు. కులగణన ద్వారా వివిధ సామాజిక వర్గాల వాస్తవ జనాభా, వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులు స్పష్టంగా తెలుస్తాయని, ఆ సమాచారం ఆధారంగా సంక్షేమ, అభివృద్ధి విధానాలను రూపొందించవచ్చని అన్నారు. జనాభా ప్రాతిపదికన అవకాశాలు, వనరులు, అభివృద్ధి ఫలాలు అందరికీ సమానంగా చేరేలా చర్యలు తీసుకోవచ్చని పేర్కొన్నారు. దేశంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా తెలంగాణలో నిర్వహించిన తరహాలో సామాజిక, ఆర్థిక, రాజకీయ సర్వే నిర్వహిస్తామని ప్రకటించారు. ఆ సర్వే ద్వారా దేశంలోని వివిధ సామాజిక వర్గాల వాస్తవ పరిస్థితులను తెలుసుకుని, వాటి ఆధారంగా భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలను రూపొందిస్తామని చెప్పారు. జనాభా ప్రాతిపదికన దేశ అభివృద్ధికి అవసరమైన నిధులు, వనరులు, అవకాశాలు, ఆస్తులు అందరికీ న్యాయంగా, సమానంగా చేరేలా విధానాలను అమలు చేస్తామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# పాలిటెక్నిక్‌లను ప్రైవేటీకరించం

మొదటి తరువాయి

మొదటి తరువాయి

ముఖ గుర్తింపు హాజరు ప్రాతిపదికన చెల్లింపులు చేస్తామని ఈ సందర్భంగా సీఎం స్పష్టం చేశారు. రాష్ట్ర నూతన విద్యా విధానాన్ని రూపొందించేందుకు విద్యా కమిషన్ను ఏర్పాటు చేశామని, కమిషన్ ఇచ్చిన నివేదికను పరిశీలించేందుకు కె.కేశవరావు నేతృత్వంలో కమిటీని నియమించినట్లు తెలిపారు. సభ్యులు తమ సూచనలు, సలహాలను కమిటీకి అందిస్తే ప్రభుత్వం వాటిని స్వీకరించేందుకు సిద్ధంగా ఉందన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం తెలిపారు. పరిశ్రమల భాగస్వామ్యంతో ఆధునిక ప్రయోగశాలలు, పరికరాలు, శిక్షణ బాలా సదుపాయాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. విద్యార్థులకు ఇంటర్న్‌షిప్లు, అప్రెంటిస్షిప్లు, ప్రాక్టికల్ ట్రైనిం గ్ అవకాశాలను పెంచుతామని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, సెమీ కండక్టర్లు, ఎలక్ట్రిక్ వాహనాలు, అడ్వాన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ వంటి కొత్త రంగాలకు అనుగుణంగా కోర్సులను ఆధునికరిస్తామని తెలిపారు. సాంకేతిక విద్య నైపుణ్యాభివృద్ధి విభాగాల అనుసంధానంతో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో మౌలిక వసతులు, ల్యాబ్లు, అధ్యాపకుల నైపుణ్యాభివృద్ధిని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.

భూములు అమ్ముకుంటారని తప్పుడు ప్రచారం పాలిటెక్నిక్ కళాశాలలను ప్రైవేటుపరం చేస్తారని, వాటి భూములను విక్రయిస్తారని, ఉద్యోగాలు పోతాయని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం మంచి సంకల్పంతో పనిచేస్తుంటే విద్యార్థుల్లో అపోహలు కలిగిస్తున్నారని అన్నారు. ఐటిఐలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా (ఎటిసి) మార్చి టాటా సహకారంతో నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ఎటిసిల కోసం ప్రభుత్వం అదనంగా 282 ఎకరాల రెవెన్యూ భూమిని బదిలీయించిందని, ఒక్కో ఎటిసిపై సుమారు రూ.46 కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. ఎటిసిల్లో చదివే విద్యార్థులకు నెలకు రూ.2 వేల స్కాలర్షిప్ అందించేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. పాలిటెక్నిక్ విద్యకు సంబంధించి ఐసిటిఇ అనుమతులపై వస్తున్న విమర్శలపైనా సీఎం స్పందించారు. స్కిల్ యూనివర్సిటీకి అవసరమైన అనుమతులు తీసుకొస్తామని తెలిపారు. సాంకేతిక విద్యను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా మార్చడం వల్ల విద్యార్థులకు భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. పాలిటెక్నిక్ కళాశాలల విషయంలో రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. పేద విద్యార్థులకు అన్యాయం జరగనివ్వబోమని, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకునే నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. రాజకీయ పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని విద్యార్థులు, ప్రజలు అడ్డుకోవాలని కోరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నేతలపై సీఎం తీవ్ర విమర్శలు చేశారు. అధికారం కోల్పోయినా అహంకారం మాత్రం పోలేదని వ్యాఖ్యానించారు. మాసబ్ ట్యాంక్ పాలిటెక్నిక్ కళాశాలలో చదువుకున్న మాజీ మంత్రి హరీశ్రావు ఇప్పుడు అదే వ్యవస్థ అభివృద్ధికి అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు.

విద్యకు 15 శాతం బడ్జెట్ లక్ష్యం

విద్య ఒక్కటే జీవితాల్లో వెలుగులు నింపుతుందని తాను సంపూర్ణంగా నమ్ముతున్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రపంచంతో పోటీపడాలంటే విద్యా విధానంలో మార్పులు అవసరమని పేర్కొన్నారు. విద్య కోసం రాష్ట్ర బడ్జెట్లో 15 శాతం కేటాయించడమే తమ లక్ష్యమని చెప్పారు. గతంలో విద్యా రంగానికి తగ్గుతూ వచ్చిన బడ్జెట్ కేటాయింపులను తాము పెంచుతున్నామని చెప్పారు. 2023 24లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యాశాఖకు రూ.19,093 కోట్లు కేటాయించగా.. తమ ప్రభుత్వం 2024 25లో రూ.21,292 కోట్లు కేటాయించిందన్నారు. 2025 26లో రూ.23,108 కోట్లకు, 2026 27లో రూ.26,647 కోట్లకు పెంచామని వివరించారు. మూడేళ్లలో విద్యాశాఖ బడ్జెట్ను రూ.7,554 కోట్లు పెంచామని చెప్పారు. అసెంబ్లీలో సభ్యులు ఇచ్చిన విలువైన సూచనలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించి విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేస్తామని సీఎం హామీ ఇచ్చారు.

# మరో ఉద్యమానికి బీఆర్ఎస్ సన్నద్ధం

మొదటి తరువాయి

రూట్ మ్యాప్ రూపొందించడంతో పాటు లక్షలాది జనాల సమీకరణలో నిమగ్నమైంది. త్వరలో గులాబీ దళపతి, పార్టీ అధినేత రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఉద్యమ కార్యాచరణపై దిశా నిర్దేశం చేయనున్నారు.

ప్రాజెక్టుల వారీగా పోరుబాట

తెలంగాణ సాగుభూములు ఎండిపోతుంటే కృష్ణా, గోదావరి జలాలను రేవంత్ రెడ్డి ఆంధ్రాకు తరలిస్తున్నారని బీఆర్ఎస్ మండిపడుతోంది. ప్రాజెక్టుల వారీగా ఆందోళనలు చేసేందుకు ఈ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. కాళేశ్వరం 7వ బ్లాక్ 2 పిల్లర్లు కుంగిపోతే వాటిని పైసా ఖర్చు లేకుండా పునరుద్ధరించేందుకు ఎల్ అండ్ టీ ముందుకు వచ్చినా కాళేశ్వరం ప్రాజెక్టు లోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ ప్రాజెక్టుల గేట్లు ఎత్తి ఆంధ్రాకు గోదావరి జలాలను తరలించడాన్ని బీఆర్ఎస్ తీవ్రంగా పరిగణిస్తున్నది. బీఆర్ఎస్ పాలనలో కోటి 25 లక్షల ఎకరాలు సాగులోకి వచ్చి రికార్డు స్థాయిలో పంటలు పండితే రేవంత్ రెడ్డి పాలనలో లక్షల ఎకరాలకే పరిమితం కావడం పట్ల బీఆర్ఎస్ మండిపడుతూ రైతు ఉద్యమాలను ఈ సమావేశంలో ఖరారుచేయనున్నట్లు తెలిసింది. ప్రధానంగా సాగునీరు, రైతుబంధు, రైతుబీమా, కౌలు రైతులకు ఆర్థిక సహాయం అంశాలపై రైతాంగ పోరాటాలకు నడుంబిగించే అవకాశముంది.

గ్రామ స్థాయిలో ఉద్యమాలు

మిషన్ కాకతీయ ద్వారా పునరుద్ధరించిన చెరువులను పడవు పెట్టడంతో భూగర్భ జలాలు అడుగుంటి బొరుబావులు అందె 250 టీఎంసీల నీరు అందుకపోవడం తో 3లక్షల ఎకరాల పంటలు ప్రశార్నకమయ్యా యని బీఆర్ఎస్ ఆందోళన వ్యక్తం చేస్తూ చెరువుల పరిరక్షణకోసం గ్రామీణ స్థాయిలో ఉద్యమాలను రూపొందించేందుకు బీఆర్ఎస్ యోచిస్తున్నట్లు సమాచారం. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 16లక్షల ప్రభుత్వ భూములు నిషేధిత జాబితాలో ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం 22ఏ తీసుకువచ్చి కోటీ 16 లక్షల ఎకరాలను నిషేధిత జాబితాలో చేర్చి తరతరాలుగా ప్రజల అధీనంలో ఉన్న భూములను ఆక్రమిస్తున్నందని, దీనికి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్త ఆందోళనలపై కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నట్లు నాయకులు చెబుతున్నారు. సుదీర్ఘ విరామం అనంతరం జరగనున్న రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో కేసీఆర్ భవిష్యత్ కార్యాచరణ ప్రకటించడంతో పాటు ప్రజా ఉద్యమాలకు శ్రీకారం చుట్ట ఉన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న నిరుద్యోగ సమస్య, ప్రభుత్వం ప్రకటించిన రెండులక్షల ఉద్యోగాల నియామకాలపై బీఆర్ఎస్ యువజన పోరాటాలకు పదును పెట్టనున్నట్లు తెలిసింది. అలాగే ఫీజు రియంబర్స్ మెంట్, పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలు, ఉపాధి హామీ, నిరుద్యోగం అంశాలపై పోరుబాట పట్టేందుకు కార్యాచరణ రూపకల్పన జరగనుంది. డిసెంబర్ వరకు ప్రజా ఉద్యమాలు నిర్వహించి అనంతరం పాదయాత్రల కార్యాచరణ రూపొందించేందుకు బీఆర్ఎస్ యోచిస్తున్నది. ఇప్పటికే 2027లో పాదయాత్రలు చేయనున్నట్లు కేటీఆర్ ప్రకటించడంతో ఈ అంశం చర్చకు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది.

# ప్రజల ఆరోగ్యమే ప్రథమ లక్ష్యం

**● టాస్క్ సిఓఓ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి**






**ఆమనగల్లు, సెప్టెంబర్11 (నేటి దర్శిని):** ఐదు మండలాల్లో ఉచిత కంటి వైద్య శిబిరాలను పూర్తిచేసుకుని శుక్రవారం కడ్తాల్ లో ఆరవ మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని కడ్తాల్ పట్టణంలోని ఎంబీఏ గార్డెన్ లో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రారంభించారు. శంకర నేత్రాలయ, చెన్నై కు చెందిన ప్రముఖ కంటి వైద్య నిపుణులచే నిర్వహిస్తున్న ఈ శిబిరానికి కడ్తాల్ మండలం తో పాటు పరిసర గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వైద్య నిపుణులు ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి తదుపరి వైద్య సేవలు, శస్త్ర చికిత్సలకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన అతిథులు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాల్లో కంటి సమస్యలు ఉన్నప్పటికీ ఆర్థిక ఇబ్బందుల కారణంగా చాలామంది సరైన సమయంలో వైద్యం చేయించుకోలేకపోతున్నారని, అలాంటి పరిస్థితుల్లో కంటి పరీక్షలతో పాటు అవసరమైన వారికి ఉచిత శాస్త్ర చికిత్సలు, కంటి అద్దాలు అందిస్తూ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేపడుతున్న సేవా కార్యక్రమం ఎంతో అభినందనీయం అని పేర్కొన్నారు. ఒక ప్రాంతానికే పరిమితం కాకుండా కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో వరుసగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తూ పేద ప్రజలకు అండగా నిలవడం సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సేవ దృక్పథానికి నిదర్శనమని అన్నారు. కంటి సమస్యలను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని అందుకే ప్రజల వద్దకే వైద్య సేవలను తీసుకెళ్లే విధంగా సుంకిరెడ్డి చేస్తున్న ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలోని ప్రజలకు ఖరీదైన కంటి వైద్యం ఉచితంగా అందుబాటులో ఉండాలన్నది ఈ సేవా కార్యక్రమం వెనుక ప్రధాన ఉద్దేశం అని, ముఖ్యంగా పేద కుటుంబాల్లో ఆర్థిక ఇబ్బందుల కారణంగా కంటి సమస్యలకు సరైన సమయంలో వైద్యం అందకపోవడం బాధాకరమన్నారు. అందుకే కంటి పరీక్షల నుంచి అవసరమైన శస్త్ర చికిత్సలు, కంటి అద్దాల పంపిణీ వరకు వీలైనంత ఎక్కువ మందికి ఉచితంగా వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని సుంకిరెడ్డి అన్నారు. వెల్దండ నుంచి ప్రారంభమైన ఈ కంటి వైద్య శిబిరాల సేవ ప్రయాణం ఆమనగల్, కల్వకుర్తి , మాడుగుల, తలకొండపల్లి, మండలాల్లో విజయవంతంగా పూర్తిచేసుకుని ఇప్పుడు కడ్తాల్లో చేరిందని అన్నారు. కడ్తాల్లో సెప్టెంబర్ 11 నుండి 16 వరకు ఉచిత కంటి పరీక్షలు, సెప్టెంబర్ 15 నుండి 19 వరకు అవసరమైన వారికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించనున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఫైనాన్స్ కమిషన్ మెంబర్ అసిఫ్ అలీ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, కడ్తాల్ సర్పంచ్ బిక్షపతి, మాజీ సర్పంచ్ ఎల్ ఎన్ రెడ్డి, మండలంలోని పలు గ్రామాల సర్పంచులు తేజు రామ్, బిఖ్య నాయక్, చిట్టి రమేష్, గోపి నాయక్, రమేష్, సీనియర్ నాయకులు చందోజీ, అప్పం శ్రీనివాసులు, కంబల్ల పరమేష్,వెంకటేష్, ఐక్యత ఫౌండేషన్ ప్రతినిధులు నేత్రాలయ వైద్య నిపుణులు, వైద్య సిబ్బంది ,వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


# వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఎక్కడ?

**● రైతు సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం.. బీజేపీ కిసాన్ మోర్చా రాస్తారోకో**






**మిడ్జిల్, సెప్టెంబర్ 11 (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):** రైతుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ నారాయణపేట జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు వెంకట్రాములు ఆధ్వర్యంలో గురువారం మక్తల్ మండలం జక్లేర్ సబ్‌స్టేషన్ ఎదుట, నేషనల్ హైవే–167పై పెద్దఎత్తున రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి ప్రభుత్వం మాట తప్పిందని విమర్శించారు. ప్రస్తుతం ఇస్తున్న నాణ్యత లేని విద్యుత్, తరచూ విద్యుత్ కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. వర్షాభావ పరిస్థితులతో సాగునీరు అందక ఎండిపోయిన పంటలను ప్రభుత్వం వెంటనే పరిశీలించాలని, నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రైతులందరి పంట రుణాలను బేషరతుగా ఏకకాలంలో మాఫీ చేయాలని స్పష్టం చేశారు. వర్షాలు సరిగా పడక, సాగునీటి వనరులు అడుగంటి తీవ్ర నష్టాన్ని చవిచూసిన నారాయణపేట జిల్లాను తక్షణమే కరువు జిల్లాగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతుల సమస్యలను పరిష్కరించే వరకు తమ పోరాటం ఆగదని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు గోవర్ధన్ గౌడ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. బలరాం రెడ్డి, ఉపాధ్యక్షుడు కర్నెస్వామి, యువ మోర్చా నాయకులు భరత్ కుమార్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి దుబ్బల హనుమంత, వివిధ మండలాల కిసాన్ మోర్చా అధ్యక్షులు, పెద్ద సంఖ్యలో బీజేపీ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.






# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

**● మండపాల వద్ద భద్రతా చర్యలు తప్పనిసరి.. డీజేలకు అనుమతి లేదు**
**● పోలీసుల నిబంధనలు పాటించాలి సీఐ మహేష్**

**మిడ్జిల్, సెప్టెంబర్ 11 ( నేటి దర్శిని ):** మిడ్జిల్ మండలంలోగణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సీఐ మహేష్ సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు, ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. శుక్రవారం మిడ్జిల్‌లో గణేష్ ఉత్సవాల నిర్వహణపై నిర్వాహకులు, ప్రజాప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గణేష్ మండపాల ఏర్పాటుకు ముందస్తు అనుమతులు తీసుకోవాలని, విద్యుత్ భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సీఐ సూచించారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు, అత్యవసర లైట్లు, అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచాలని, భక్తుల రద్దీని నియంత్రించేందుకు వాలంటీర్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మండపాల కారణంగా ప్రజలు, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లౌడ్‌స్పీకర్ల వినియోగంలో నిర్ణీత సమయాలు, శబ్ద పరిమితులను తప్పనిసరిగా పాటించాలని, డీజేలకు ఎలాంటి అనుమతి లేదని సీఐ మహేష్ స్పష్టం చేశారు. ఉత్సవాల సమయంలో మద్యం, మత్తు పదార్థాల వినియోగంతో పాటు ప్రమాదకర ఆయుధాలు, బాణసంచా వినియోగాన్ని నివారించాలని సూచించారు. యువత, ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యతగా వ్యవహరించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చూడాలని కోరారు. నిమజ్జన ఊరేగింపులను పోలీసులు సూచించిన మార్గాల్లోనే నిర్వహించాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా రెచ్చగొట్టే నినాదాలు, వివాదాస్పద కార్యక్రమాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, గణేష్ ఉత్సవాలను ఐక్యత, సోదరభావంతో విజయవంతంగా నిర్వహించాలని సీఐ మహేష్ కోరారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు పూర్తిగా సహకరిస్తామని తెలిపారు. సమావేశంలో ఎంపీడీఓ లక్ష్మణ్ రాథోడ్, ఎస్ఐ శ్రీనివాసులు, మిడ్జిల్ సర్పంచ్ ఎడ్ల శంకర్, వివిధ గ్రామాల సర్పంచ్లు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ క్రాప్ సర్వేకు రైతులు సహకరించాలి

**● మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్**



**ఆమనగల్లు, సెప్టెంబర్11 (నేటి దర్శిని):** డిజిటల్ క్రాప్ సర్వేకు రైతులు సహకరించాలని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామంలో జరుగుతున్న డిజిటల్ క్రాప్ సర్వేను ఆయన పరిశీలించారు. మీ విలేజ్ లో చేపడుతున్న సర్వేకు రైతులు సహకరించాలని కోరారు. పంట వివరాల నమోదు ప్రక్రియ ఈ నెల 30 చివరి తేదీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రాప్ సర్వే సూపర్ వైజర్ స్రవంతి, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గణేశ్ మండపాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి

**● మహేశ్వరం ఏసీపీ జానకీ రెడ్డి**




**ఆమనగల్లు, సెప్టెంబర్11 (నేటి దర్శిని):** గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విగ్రహాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా సంబంధిత శాఖ అధికారుల నుంచి అనుమతులు తీసుకోవాలని మహేశ్వరం ఏసీపీ జానకీ రెడ్డి సూచించారు.శుక్రవారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీ గార్డెన్స్ లో గణేశ్ విగ్రహ నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు. మండపాల ఏర్పాటుకు ముందుగా అనుమతులు తీసుకోవడంతో పాటు విద్యుత్ కనెక్షన్లు, సౌండ్ సిస్టమ్, మండపం ఏర్పాటు, రహదారి భద్రత తదితర అంశాల్లో నిబంధనలు పాటించాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ హెచ్చరించారు.విగ్రహం ఏర్పాటు చేసినప్పటి నుంచి నిమజ్జనం పూర్తయ్యే వరకు మండపం నిర్వాహకులు, కమిటీ సభ్యులు పూర్తి బాధ్యత తీసుకోవాలని తెలిపారు. మండపాల వద్ద భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని భద్రతా చర్యలు చేపట్టాలని,ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనుమతి లేకుండా మండపాలు ఏర్పాటు చేయడం, నిబంధనలకు విరుద్ధంగా లౌడ్‌స్పీకర్లు వినియోగించడం వంటి చర్యలకు పాల్పడవద్దని స్పష్టం చేశారు. గణేశ్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో నిర్వహించి పోలీసులకు సహకరించాలని ఏసీపీ జానకీ రెడ్డి కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, కమిషనర్ రాఘవేందర్ రెడ్డి,కౌన్సిలర్లు పాపిశెట్టి రాము, ముక్తాల వెంకటయ్య,మహేష్,ఎస్సై సంతోష్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కంచన్‌పల్లిలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం

**● 100 మందికి వైద్య పరీక్షలు.. 25 మంది నుంచి క్షయ నిర్ధారణకు నమూనాల సేకరణ**



**మిడ్జిల్, సెప్టెంబర్ 11 (నేటి దర్శిని):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మీర్జా ఆదేశాల మేరకు మిడ్జిల్ మండలంలోని కంచన్‌పల్లి గ్రామంలో శుక్రవారం ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు. జ్వరం, దగ్గు, జలుబు, కాళ్లు–ఒళ్లు నొప్పులు తదితర సమస్యలతో వచ్చిన సుమారు 100 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, బీపీ, షుగర్ పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. శిబిరంలో క్షయ వ్యాధి అనుమానితులు 25 మందిని గుర్తించి కఫం నమూనాలు సేకరించారు. పరీక్షల్లో క్షయ నిర్ధారణ అయితే ఆరు నెలల పాటు ఉచితంగా మందులు అందించడంతో పాటు పౌష్టికాహారం కోసం నెలకు రూ.500 చొప్పున ఆరు నెలల పాటు ఆర్థిక సహాయం అందుతుందని వైద్య సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యుడు డాక్టర్ శశాంక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆయుబ్ ఖాన్, హెల్త్ అసిస్టెంట్లు దేవయ్య, సంపత్‌కుమార్, ఏఎన్ఎం పారిజాత, ఆశా కార్యకర్తలు జుబేదా, శోభ, శిరీష, బాలమణి, లక్ష్మి, లక్ష్మమ్మ, చంద్రకళ పాల్గొన్నారు.

WWW.NETIDARSHINI.COM
RNI NO: TGTEL/25/A0471
తెలుగు దిన పత్రిక
సత్య శోధనే మా లక్ష్యం...
www.epaper.netidarshini.com
శనివారం 12-09-2026

# కాళీమాత గుడిలో చేపలు తిన్న బెంగాల్ సీఎం

**కోల్‌కతా సెప్టెంబర్ 11,(నేటి దర్శిని)**

దుర్గాపూజ వేళ మాంసాహారం తినరాదు అని బెంగాలీలకు ఇటీవల ఓ హిందూ సాధువు సూచన చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారి తీశాయి. గుడిలో మాంసాహారాన్ని భుజించడం సంప్రదాయమా కాదా అన్న చర్చ జరిగింది. కానీ బెంగాల్‌లో మాత్రం గుడిలో చేపల్ని తింటారు. ఇక గురువారం కౌశిక్ అమావాస్య సందర్భంగా ఆ రాష్ట్ర సీఎం సువేంధు అధికారి చేపలు తిన్నారు. కోల్‌కతాలోని కాళీఘాట్‌ను విజిట్ చేసిన ఆయన అక్కడ అమ్మవారికి నైవేద్యంగా సమర్పించిన ఫ్రై చేపను భుజించారు. ఫ్రైడ్ ఫిష్‌తో పాటు బసంతి పులావ్ ఆయన ప్లేట్‌లో ఉన్నట్లు ఫోటోలు, వీడియోలు రిలీజ్ అయ్యాయి.కాళీమాతకు మేక మాంసం. చేపల్ని నైవేద్యంగా పెట్టడం బెంగాల్‌లో సంప్రదాయం. ఇక ఆ నైవేద్యాన్ని భక్తితో భక్తులు సేవిస్తారు. అయితే శాఖాహార భోజన పద్ధతులను బెంగాలీలపై రుద్దుతున్నట్లు బీజేపీపై విమర్శలు వస్తున్న నేపథ్యంలో సీఎం సువేందు అధికారి తాజా స్టంట్‌తో చెక్ పెట్టే ప్రయత్నం చేశారు. ఈ ఘటనతో శాఖాహార, మాంసాహార చర్చ ముగుస్తుందని ఆశిస్తున్నట్లు బీజేపీ పేర్కొన్నది. బెంగాలీ విశ్వాసాలను, సంప్రదాయాలను, జీవన



విధానాలను గౌరవిస్తామని, సీఎం సువేందు అధికారి నాయకత్వంలో బెంగాలీలకు అన్ని ప్రయోజనాలు కలిగేలా చేస్తామని బీజేపీ ప్రతినిధి ప్రదీప్ భండారి తెలిపారు. ఇటీవల భగేశ్వర్ థామ్‌కు చెందిన ధీరేంద్ర శాస్త్రి.. ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ దుర్గాపూజ వేళ మాంసాహారాన్ని విడిచిపెట్టాలని పేర్కొన్నారు. దుర్గాపూజ వేళ నాన్ వెజ్ తింటున్న బెంగాలీలను పాకండులు అంటూ విమర్శించారు. బెంగాల్‌లోని మాంసం, లిక్కర్ షాపులు దుర్గాపూజ వేళ మూసివేయాలని కూడా భగేశ్వర్ బాబా తన ప్రసంగంలో తెలిపారు. ఆ వ్యాఖ్యలతో బెంగాలీ ప్రజల్లో వెజ్-నాన్‌వెజ్ అంశంపై చర్చ మొదలైంది. కానీ ఆ బాబాను ఓ కార్యక్రమానికి సీఎం ఆహ్వానించారు. బెంగాలీ ఆహార నియమావళి విషయంలో ఎవరూ తమకు హుకుం ఇవ్వలేరని సీఎం అన్నారు. బెంగాలీలు చేపలు, మాంసాన్ని తింటారని, ఈ అంశంలో వివేకానంద కూడా బెంగాలీలకు అనుకూలంగా మాట్లాడారని ఆ రాష్ట్ర బీజేపీ చీఫ్ సమిక్ భట్టాచార్య తెలిపారు. భగేశ్వర్ బాబా దిష్టబొమ్మలను దగ్ధం చేసిన వారిని అరెస్టు చేయాలని సీఎం ఆదేశించారు. తాను సనాతన హిందువును అని, మహాష్టమి నాడు దుర్గామాతను పూజిస్తానని, ఆ రోజు సాత్విక ఆహారాన్ని తీసుకుంటానని, కార్తీక మాసంలో కూడా శాఖాహారం తింటానని, అయితే కాళీమాతకు నైవేద్యం పెట్టిన నాన్‌వెజ్ ఆహారాన్ని కూడా తింటానని, ఇవాళ కాళీ గుడిలో అమ్మవారికి చేప తల, ఫ్రైడ్ ఫిష్, బసంతి పులావ్ పెట్టారని, వాటిని తిన్నట్లు సీఎం తెలిపారు.

# పాకిస్తాన్‌లో మైనర్ హిందూ బాలికలపై దారుణం

**-అంజాద్ సోలాంగి, మన్సూర్ సోలాంగి చేతిలో 13, 14 ఏళ్ల అక్కాచెల్లెళ్ల కిడ్నాప్**
**-బాలికలను బలవంతంగా ఇస్లాంలోకి మార్చిన నిందితులు**
**-మతమార్పిడి అనంతరం బాలికలకు బలవంతపు వివాహం**
**-తమను తల్లిదండ్రుల వద్దకు పంపాలంటూ కోర్టులో బాలికల వేడుకోలు**
**-బాలికల అభ్యర్థనను పట్టించుకోని జిల్లా కోర్టు**
**-తల్లిదండ్రుల వద్దకు పంపకుండా సురక్షిత ప్రాంతానికి తరలింపు**
**-సింధ్‌లో పది రోజుల్లో ఆరుగురు మైనర్ బాలికల కిడ్నాప్**
**వరుస ఘటనలపై సింధీ హక్కుల సంస్థ ఆందోళన**

**న్యూఢిల్లీ: సెప్టెంబర్ 11,(నేటి దర్శిని)**

పాకిస్తాన్‌లో మైనారిటీలపై వేధింపులు, దాడులు సాధారణమయ్యాయి. ముఖ్యంగా హిందూ యువతుల్ని కిడ్నాప్ చేసి, బలవంతపు మతమార్పిడులకు పాల్పడుతున్నారు. తాజాగా, అలాంటి ఒక ఘటనే ఇటీవల పాకిస్తాన్‌లో జరిగింది. 13, 14 ఏళ్ల వయసున్న హిందూ అక్కాచెల్లెళ్లను కిడ్నాప్ చేసి, బలవంతపు మత మార్పిడి చేశారు. అనంతరం పెళ్లి కూడా చేసుకున్నారు. ఈ ఘటన ఈ నెల 9న పాకిస్తాన్, సింధ్ ప్రాంతంలోని తాండో అల్లహ్యార్ జిల్లాలో జరిగింది. ఈ ప్రాంతంలో హిందువులు ఎక్కువగా ఉంటారు.కచ్చి కోల్హి అనే హిందూ మతానికి




చెందిన 13, 14 ఏళ్ల బాలికలను అంజాద్ సోలాంగి, మన్సూర్ సోలాంగి అనే ఇద్దరు వ్యక్తులు కిడ్నాప్ చేశారు. బలవంతంగా ఇస్లాంలోకి మార్చారు. అనంతరం పెళ్లి చేసుకున్నారు. ఈ ఘటనపై బాధిత కుటుంబం స్థానిక జిల్లా కోర్టును ఆశ్రయించింది. బాధిత బాలికలు ఇద్దరూ కోర్టుకు హాజరయ్యారు. తమను కిడ్నాప్ చేసి, మత మార్పిడి చేసి, బలవంతంగా పెళ్లి చేసుకున్నారని ఆ బాలికలు కోర్టుకు తెలిపారు. తమను తల్లిదండ్రులతోపాటు ఇంటికి పంపించాలని బాలికలు కోర్టును వేడుకున్నారు. అయినప్పటికీ కోర్టు కరుణించలేదు. బాలికలను తమ తల్లిదండ్రులు ఉండే ఇంటికి పంపించేందుకు కోర్టు నిరాకరించింది. బాలికలను సురక్షిత ప్రదేశానికి మాత్రమే తరలించాలని కోర్టు ఆదేశించింది. ఈ విషయంలో బాలికలు న్యాయమూర్తిని ఎంతగా వేడుకున్నా, కన్నీళ్లు పెట్టుకున్నా సరైన స్పందన రాలేదు. ఈ ఘటన అక్కడి హిందువుల విషయంలో పాక్ ముస్లిం ప్రజలు, వ్యవస్థలు ఎలా ప్రవర్తిస్తున్నాయో తెలియజేస్తుంది. పాకిస్తాన్‌లో హిందువులపై జరుగుతున్న దాడులపై అమెరికాకు చెందిన సింధి హక్కుల సంస్థ ఆవేదన వ్యక్తం చేసింది. సింధ్ జిల్లాలో గడిచిన పది రోజుల్లో ఆరుగురు మైనర్ బాలికలను కిడ్నాప్ చేసి, మత మార్పిడులకు పాల్పడ్డారని ఈ సంస్థ తెలిపింది. ఇటువంటి ఘటనలు పాకిస్తాన్‌లో సర్వసాధారణమైపోయాయని వెల్లడించింది.

# 26 ఏళ్ల యువకుడిలో గర్భసంచి..

**-ఇన్‌ఫెర్టిలిటీ పరీక్షలో**
**బయటపడ్డ అరుదైన లక్షణం**

**న్యూఢిల్లీ: సెప్టెంబర్ 11(నేటి దర్శిని)**

ఢిల్లీలో ఒక అరుదైన వైద్య ఘటన జరిగింది. స్త్రీలలో మాత్రమే ఉండే గర్భసంచి.. ఒక 26 ఏళ్ల యువకుడిలో గుర్తించారు. ఇదో అరుదైన శారీరక లక్షణమని వైద్యులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలివి. ఢిల్లీకి చెందిన 26 ఏళ్ల ఒక యువకుడు సంతానలేమి సమస్యతో ఇటీవల ఆస్పత్రికి వైద్య పరీక్షల కోసం వెళ్లాడు. అక్కడ ప్రత్యేక వైద్య నిపుణులు అతడికి పలు పరీక్షలు నిర్వహించారు. అతడికి మగవారికి లాగే అవయవాలు, ఇతర లక్షణాలు సాధారణంగానే ఉన్నాయి.కానీ, కొన్నింటిలో తేడాలున్నట్లు వైద్యులు గుర్తించారు. అతడికి రెండు వృషణాలు లేవు. అలాగే, వీర్య పరీక్ష నిర్వహించగా శుక్రకణాలు అస్సలు లేవని తేలింది. దీంతో అతడికి వైద్యులు మరిన్ని పరీక్షలు నిర్వహించారు. క్రోమోజోమ్ పరీక్ష నిర్వహించగా



మగవారికి ఉండే ఎక్స్‌వై మేల్ క్రోమోజోమ్‌లే ఉన్నాయి. ఈ విషయంలో ఎలాంటి లోపం లేదు. అనంతరం అతడికి ఎంఆర్‌ఐ, అల్ట్రాసౌండ్ స్కానింగ్ నిర్వహించగా షాకింగ్ విషయం బయటపడింది. అదే.. అతడికి గర్భసంచి ఉండటం. అది కూడా మహిళల్లాగే పూర్తిస్థాయి గర్భసంచిని అతడి కడుపులో వైద్యులు గుర్తించారు. అలాగే, వృషణాలు కూడ గర్భసంచి లోపల ఉన్నాయి. అవి కూడా మహిళల్లో ఉండే అండాలలాగా ఉన్నట్లు కనుగొన్నారు. ఇలా మగవారిలో గర్భసంచి, అండాలు ఉండటాన్ని వైద్య పరిభాషలో పెర్సిస్టెంట్ ముల్లేరియన్ డక్ట్ సిండ్రోమ్ (పీఎండీఎస్) అంటారని వైద్య నిపుణులు అంటున్నారు. ఇది చాలా అరుదైన లక్షణమని అన్నారు. వారు మగవారిలాగే, ఇతర అవయవాలు, లక్షణాలు కలిగి ఉన్నప్పటికీ గర్భసంచి, అండాలు కలిగి ఉంటారని వైద్య నిపుణులు వివరించారు. ఇక, వీర్యంలో శుక్రకణాలు లేకపోవడాన్ని అజూస్పెర్మియా అంటారని కూడా వైద్యులు తెలిపారు. వీరికి పిల్లలు పుట్టే అవకాశాలు తక్కువే ఉంటాయన్నారు. ఈ అరుదైన లక్షణాలు బయటపడ్డ వ్యక్తిలోని గర్భసంచిని, వృషణాల్ని తొలగించామని వైద్యులు తెలిపారు. దీనికి కారణం ఉందన్నారు. ఇవి ఇలాగే ఉండిపోతే.. అవి క్యాన్సర్‌కు దారి తీసే అవకాశం ఉందని, అందుకే వాటిని అతడి శరీరం నుంచి తొలగించామని చెప్పారు. ప్రస్తుతం అతడు క్షేమంగానే ఉన్నట్లు తెలిపారు. అతడి గర్భసంచి, వృషణాల్ని పరీక్షల కోసం పంపించామన్నారు

# స్టూడెంట్ వీసాలను తగ్గించిన ఆస్ట్రేలియా..

**న్యూఢిల్లీ: సెప్టెంబర్ 11, (నేటి దర్శిని)**

అంతర్జాతీయ విద్యార్థులకు జారీ చేసే వీసాలను ఆస్ట్రేలియా తగ్గించింది. దీంతో భారతీయ విద్యార్థులపై తీవ్ర ప్రభావం పడింది. గడిచిన పదేళ్లలో స్టూడెంట్ వీసాల తిరస్కరించిన రేటు తారా స్థాయికి చేరినట్లు తెలుస్తోంది. ఆ దేశ హోంశాఖ డేటా ప్రకారం 2026 జూన్‌లో 24.2 శాతం మేర స్టూడెంట్ వీసాలను ఆస్ట్రేలియా తిరస్కరించినట్లు తెలిసింది. 2016 జూన్‌లో 7.9 శాతంగా ఉన్న తిరస్కరణ రేటు.. ఇక 2026 జూన్ వరకు అత్యధిక స్థాయికి చేరినట్లు ప్రభుత్వ డేటా ద్వారా వెల్లడైంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో నేపాల్, ఇండియా స్టూడెంట్ల వీసాలను ఆస్ట్రేలియా అత్యధిక స్థాయిలో




తిరస్కరించింది. నేపాల్‌కు చెందిన 51 శాతం మంది విద్యార్థులను వీసాలను, భారత్‌కు చెందిన 40 శాతం మంది విద్యార్థులను వీసాలను తిరస్కరించినట్లు తెలుస్తోంది. ఇక చైనా విద్యార్థుల వీసాల తిరస్కరణ రేటు 5.8 శాతం ఉన్నట్లు గుర్తించారు. వలసల అవసరాలకు తగినట్లు చెకింగ్ చేస్తున్నట్లు ఆస్ట్రేలియా చెబుతున్నా.. విద్యార్థుల వీసాలపై స్క్రూట్నీ పెరిగినట్లు డేటా ద్వారా తెలుస్తోంది. ఆస్ట్రేలియా వీసా తిరస్కరణకు గురైన విద్యార్థులు ముందుగా రెఫ్యూజల్ లెటర్‌ను పరిశీలించాలి, దాంట్లో పేర్కొన్న కారణాలను విశ్లేషించుకోవాలి, ఒకవేళ న్యాయపరంగా కరెక్టుగా ఉంటే, అవసరమైతే మళ్లీ దరఖాస్తు చేసుకునే వీలు ఉంటుంది. అడ్మినిస్ట్రేటివ్ రివ్యూ ట్రిబ్యునల్ ద్వారా విద్యార్థులు మరోసారి తమ వీసా అప్లికేషన్ చేసుకోవచ్చు.

# సంపాదకీయం

## మనిషిని బట్టి మారుతున్న న్యాయం



మానవుడి జీవితంలో విలువైనవి ఏమంటే విద్య, ఆరోగ్యం వాటి తర్వాత డబ్బు. ప్రస్తుత కాలంలో డబ్బున్న వాడు కోట్లకు పడగెత్తడానికి ఎన్నో రకాల దుర్మార్గాలకు పాల్పడుతున్నాడు. కానీ సామాన్యుడికి మాత్రం అది సంపాదించడం ప్రతిరోజు సమస్యగా పరిణమించుతున్నది. ఆర్థిక సంస్థలైన బ్యాంకులు, జీవిత బీమా సంస్థలు కూడా పేదవాడిని చిన్నచూపు చూస్తాయి, పెద్దవాళ్లను అక్కున చేర్చుకుంటాయి. వాళ్లకు బడా పార్టీల నుండి కోట్ల రూపాయల డిపాజిట్లు అవసరం కావచ్చు. కానీ ప్రతిరోజు బ్యాంకులద్వారా చిన్నచిన్న లావాదేవీలు జరిపే సామాన్యుడు కూడా ముఖ్యమే. అయితే ఈ విషయంలో ప్రభుత్వం కూడా వివక్ష చూపిస్తుంది. బడా పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సంస్థలపట్ల ఉదారంగా వ్యవహరిస్తుంది. మామూలు వ్యక్తి పట్ల కర్కశంగా ప్రవర్తిస్తున్నది. ఎన్‌సిఎల్‌టి నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ 2016లో ఏర్పడిన ఒక ప్రాధికార సంస్థ. కార్పొరేట్ సంస్థలకు వచ్చే సివిల్ తగవులను రుణ సంబంధ సమస్యలను తీర్చుతుంది. జీ గ్రూప్ సంస్థల అధినేత సుభాష్ చంద్ర తాను ప్రత్యక్షంగా బ్యాంకుల నుండి రుణం తీసుకోకపోయినా 22,657 కోట్ల రూపాయల రుణానికి తన జేబు సంస్థ ఎస్ఎల్ గ్రూపు వారికి గ్యారెంటర్‌గా అంటే వ్యక్తిగత పూచీకత్తుగా సంతకం చేశాడు. తీసుకున్న రుణం తీర్చలేని పరిస్థితుల్లో సుభాష్ చంద్ర ఆ మొత్తాన్ని చెల్లించవలసి ఉంటుంది. ఈ విధంగా ఆ గ్రూపుకు రుణం ఇచ్చిన వారిలో జీవిత బీమా సంస్థ కెనరా, యూనియన్, ఆక్సిస్, హెచ్‌డిఎఫ్ సి బ్యాంకులు ఉన్నాయి ఎస్ఎల్ గ్రూపు తాను దివాలా తీసినట్లు ప్రకటించి తన రుణ విషయమై ఎన్‌సిఎల్‌టి సెటిల్మెంట్ కోరింది. మొన్న ఆగస్టు 26 నాడు ఎన్‌సిఎల్‌టి సంస్థ సమావేశమై ఆ రుణం మొత్తాన్ని రద్దు చేస్తూ సుభాష్ చంద్ర వద్ద ఉన్న కేవలం 6.25 కోట్ల రూపాయలు చెల్లిస్తే సరిపోతుందని తీర్పు ఇచ్చింది. మరొక పాతిక లక్షల రూపాయలు ఖర్చుల నిమిత్తమై చెల్లించాలి. సుభాష్ తన ఖాతాలో అంతకుమించి డబ్బులు లేవని చూపించాడు. దాంతో 99.97% రుణాన్ని రద్దు చేస్తూ కేవలం 0.03% చెల్లిస్తే సరిపోతుందని ఎన్‌సిఎల్‌టి సెటిల్మెంట్ తీర్పు చెప్పింది. ఇందుకు సభ్యుల్లో 80.81 శాతం అనుకూలంగా ఓటు వేయడం ఆశ్చర్యకరం. రుణదాతలైన ఎల్ఐసి, ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకులు అన్నీ వ్యతిరేకించినా ఫలితం లేకపోయింది. ఇప్పుడు వారు కోర్టుకు వెళ్లే ఆలోచనతో ఉన్నారు. ఎన్‌సిఎల్‌టికి కార్పొరేట్ సంస్థలపై ఎందుకింత ప్రేమ? సుభాష్ బిజెపి ఎంపి కావడం వల్లనేనా? పారిశ్రామికవేత్తలకు, మీడియా దిగ్గజాలకు, కార్పొరేట్ సంస్థలకు ఎర్రతివాచిపరచి వారి వందల వేల కోట్ల రుణాలు కొట్టివేస్తూ ఇస్తున్న తీర్పులు దేశంలో సగటు మనిషిని ఆశ్చర్యంలో ముంచెత్తుతున్నాయి.పేదవాడు లేదా సామాన్యుడు ఒక నెల ఇఎంఐ కట్టకపోయినా లేదా ఆలస్యమైనా జరిమానా వేయడం, జప్తులు చేయడం లాంటివి చేసే బ్యాంకులు బడాబాబుల వద్ద చేతులెత్తేస్తున్నాయి, మోకరిల్లుతున్నాయి. నిస్సహాయతను వ్యక్తం చేస్తున్నాయి. అసలు ఈ రుణమాఫీ సెటిల్మెంట్ కూడా చాలా వ్యూహాత్మకంగా జరిగినట్లు తెలుస్తోంది. ఆయనకు అనుకూలంగా ఓటు వేసిన 80.81 శాతం మందిలో 60 శాతం మంది ఆయన గ్రూపు కంపెనీల సభ్యులే. వారు సహజంగానే సుభాష్ చంద్ర రుణమాఫీకి అనుకూలంగానే ఓటు వేసి తమ మద్దతు తెలిపారు. వ్యతిరేకించిన వారిలో కేవలం ఎల్ఐసి, ప్రైవేట్, ప్రభుత్వ రంగ బ్యాంకులు. అవి ఈ రకమైన వేల కోట్ల నష్టం భరించడానికి సిద్ధంగా లేవు. అందుకే అవి న్యాయం కోసం కోర్టుల తలుపు తట్టబోతున్నాయి. ఒక సంవత్సరం క్రితం పారిశ్రామికవేత్త మాజీ ఎంపి టి సుబ్బరామిరెడ్డి విషయంలో కూడా ఎన్‌సిఎల్‌టి ఇదే విధంగా ప్రవర్తించింది. ఆయన గాయత్రీ ప్రాజెక్టుల అధినేత. ఆ సంస్థ అప్పుల్లో కూరుకుపోయిందని సిబ్బందికి జీతాలు చెల్లించే పరిస్థితి లేదని చెప్పి దివాలా తీసినట్లు బ్యాంకులకు తెలిపింది. బ్యాంకుల నుండి రూ. 8100 కోట్ల రుణం తీసుకోగా ఎన్‌సిఎల్‌టి మాత్రం రూ. 5700 కోట్లు మాఫీ చేస్తూ కేవలం రూ. 2400 కోట్లు చెల్లిస్తే చాలు అంటూ వన్ టైం సెటిల్మెంట్ కింద తీర్పు చెప్పింది. రుణాలు ఇచ్చిన కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిస్సహాయంగా తీర్పును అమలు చేశాయి. సామాన్యుడికి సెక్యూరిటీ మొత్తం పై 80% మాత్రమే రుణం మంజూరు చేసే బ్యాంకులు 8100 కోట్లు మంజూరు చేసేటప్పుడు ఏ సెక్యూరిటీ పెట్టుకో లేదా ఎందుకింత పక్షపాతం? ఇది కేవలం బడా బాబుల వరకే పరిమితమా? లిక్కర్ డాన్ విజయ్ మాల్యా విషయంలోనూ అదే జరిగింది. విదేశాలలో విలాసాలలో మునిగితేలుతున్న మాల్యాను కనీసం మన దేశానికి కూడా తిరిగి రప్పించలేక పోతున్నాయి మన చట్టాలు. పైగా తాను రూ. 6,203 కోట్ల రూపాయలు బాకీ పడితే తన నుండి రూ. 14,100 కోట్లు వసూలు చేశారని మాల్యా ఆరోపిస్తున్నాడు, వాపోతున్నాడు. సామాన్యుడి ప్రతి పైసాకు వడ్డీతో సహా ముక్కుపిండి వసూలు చేసే బ్యాంకులు పలుకుబడి గల పెద్ద మనుషుల విషయంలో చాలా ఉదారంగా ప్రవర్తించడం దారుణం. చివరకు ఈ ఎగవేయబడ్డ లేక అధికారికంగా రుణమాఫీ అయిన డబ్బు మొత్తం పేదలకు భారం అవుతుంది. వారు అందించే ప్రతి సర్వీసుకు చార్జీలు పెంచి వినియోగ దారుడిపై అదనపు భారం వేస్తారు. అంటే బడా బాబులు ఎగ్గొట్టే డబ్బులు పేదలు చెల్లించాల్సి వస్తుందన్నమాట. ఎన్‌సిఎల్‌టి ధర్మాసనం -ఐదుగురు సభ్యులతో కూడిన బెంచ్ మొదటి సెటిల్మెంట్ తీర్పును తాత్కాలికంగా నిలిపివేసింది. కానీ భవిష్యత్తులో ఆ బెంచ్‌పై ఎన్ని రాజకీయ ఒత్తిడులు ఉంటాయో, అది ఏ రకమైన సెటిల్మెంట్ చేస్తుందో వేచిచూడాల్సిందే. ప్రధాన ప్రతిపక్షం మాత్రం బ్యాంకులకు బాగా గుండు కొట్టించారంటూ వ్యాఖ్యానించింది. ఒక మాల్యా, ఒక సుబ్బరామిరెడ్డి, ఒక సుభాష్ చంద్ర వేల కోట్ల రూపాయలు ఎగవేత వేస్తూ బ్యాంకుల ఆదాయానికి గండి కొడుతుంటే ఆర్థిక శాఖ మంత్రి నిర్మలమ్మ నిమ్మకు నీరెత్తినట్లుంది. ఇంకా ఏ ఏ బ్యాంకులు విలీనం చేయాలా అని, జీవిత బీమా సంస్థలో ఇంకా ప్రైవేటు పెట్టుబడులు ఎలా ప్రోత్సహించాలని ఆలోచిస్తున్నట్లు ఉంది. పేదవారికి, చిరుద్యోగులకు రుణాలు మంజూరు చేయాలంటే గ్యారెంటర్లు కావాలి. అనేక నియమాలు అడ్డొస్తాయి.కానీ పెద్ద వారి విషయంలో అవన్నీ అవసరం లేకుండానే రుణాలు మంజూరు అవుతాయి. నియమాలను తుంగలో తొక్కుతారు. ఒక రైతు అప్పు కోసం బ్యాంకుకు చెప్పులరిగేలా అధికారులు తిప్పుకోవడం చూస్తుంటాం. కార్పొరేట్లకు మాత్రం ఎర్రతి వాచీపరచి గ్యారంటీలు లేకుండా కూడా వేల కోట్లు రుణం మంజూరు చేయగలరు. వడ్డించేవాడు మనవాడైతే పంక్తి చివరన కూర్చున్నా రావలసినవన్నీ వస్తాయేమో!

RNI NO: TGTEL/25/A0471
తెలుగు దిన పత్రిక

## వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

●చెరువులు, బేబీ పాండ్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ





**మిడ్జిల్,సెప్టెంబర్ 11 (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో ):**
వినాయక విగ్రహాల నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ డి.జానకి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లాలోని నిమజ్జనానికి అనువైన చెరువులు, కృత్రిమ బేబీ పాండ్లను వారు సంయుక్తంగా పరిశీలించారు. క్రిస్టియన్‌పల్లి సమీపంలోని బేబీ పాండ్‌తో పాటు పాలకొండ, శ్రీనివాస్ కాలనీ, అప్పన్నపల్లి, చిన్నదర్పల్లి చెరువులను పరిశీలించారు. అప్పన్నపల్లి చెరువు వద్ద రెండు పెద్ద బేబీ పాండ్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నిమజ్జన కేంద్రాల వద్ద బారికేడ్లు, విద్యుత్ దీపాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ వంటి ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రజలు నిర్దేశిత నిమజ్జన కేంద్రాలను మాత్రమే వినియోగించేలా విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. పోలీసు, మున్సిపల్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేసి ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చర్యలు చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. మహబూబ్‌నగర్ నుంచి వచ్చే పెద్ద విగ్రహాల నిమజ్జనానికి బీచుపల్లి వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని గద్వాల జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

## వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

●ప్రజలకు మెరుగైన సేవలు, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి
●మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్




**మిడ్జిల్,సెప్టెంబర్ 11, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో) :**
మహబూబ్‌నగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని వివిధ విభాగాలు, పెండింగ్ కేసులు, ఫిర్యాదుల పరిష్కారం, రికార్డుల నిర్వహణను పరిశీలించారు. ఫిర్యాదు దారులతో మర్యాదగా వ్యవహరించి వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. వన్‌టౌన్ పరిధిలోని ప్రధాన వాణిజ్య, రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ సూచించారు. రద్దీ సమయాల్లో ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని, నో-పార్కింగ్ ప్రాంతాల్లో వాహనాల నిలుపుదలను నియంత్రించాలని, పాదచారులు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని ఆదేశించారు. వినాయక చవితి నేపథ్యంలో మండపాలు, ఊరేగింపులు, నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ముందస్తు ప్రణాళికతో బందోబస్తు ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట అదనపు సిబ్బందిని వినియోగించాలని సూచించారు. సున్నిత ప్రాంతాల్లో నిఘా, రాత్రి గస్తీ పెంచాలని ఆదేశించారు. ప్రజలు, ఉత్సవ నిర్వాహకులు పోలీసులకు సహకరించి ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించాలని ఎస్పీ కోరారు. అత్యవసర పరిస్థితుల్లో జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712659360 లేదా డయల్ 112కు సమాచారం అందించాలని సూచించారు. ఈ తనిఖీలో వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్యతో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లాపూర్‌లో ఉచిత పశువైద్య శిబిరం

●గర్భకోశ వ్యాధుల నివారణపై పాడి రైతులకు అవగాహన



**మిడ్జిల్, సెప్టెంబర్ 11 (నేటి దర్శిని):**
మిడ్జిల్ మండలంలోని మల్లాపూర్ గ్రామంలో పశువైద్య-పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భకోశ వ్యాధుల నివారణపై పాడి రైతులకు అవగాహన కల్పించడంతో పాటు 46 పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్సలు అందించారు. 12 దూడలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ అనుప శివరాజ్ మాట్లాడుతూ ఎల్‌నినో వంటి వాతావరణ పరిస్థితులను తట్టుకుంటూ పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకోవాలని రైతులకు సూచించారు. వ్యవసాయంతో పాటు పాడి సంపదను పెంపొందించుకోవడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చన్నారు. పశు పోషణ, సెక్స్ సార్టెడ్ సీమెన్ ద్వారా ఆడ దూడల ఉత్పత్తి, రాయితీపై గడ్డి విత్తనాల పంపిణీ, పశువులకు సకాలంలో టీకాలు, వైద్య సేవలపై రైతులకు వివరించారు. పశువులకు అవసరమైన వైద్య సేవలు అందించేందుకు శాఖ తరఫున చర్యలు తీసుకుంటామని తెలిపారు.
కార్యక్రమంలో డాక్టర్ శ్రావణి, డాక్టర్ ఆషారాణి, విజయ డైరీ ప్రెసిడెంట్, ఉపసర్పంచ్ అంజిరెడ్డి, గ్రామ పెద్దలు బంగారు, సుధాకర్ రెడ్డి, జంగారెడ్డి, సైదులు, జేవీఓ సత్యం, వీఎల్ఓ దామోదర్, ఓఎస్ సత్యం, గోపాలమిత్రులు నర్సింహులు, మల్లేష్, రామకృష్ణతో పాటు పలువురు పాడి రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు మెరుగుపరచాలి

●వైద్యులు సకాలంలో అందుబాటులో ఉండాలి
●మందుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి



**చింతపల్లి, సెప్టెంబర్ 11 (నేటి దర్శిని):**
చింతపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని బీజేపీ మండల నాయకులు శుక్రవారం సందర్శించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. వైద్యులు సకాలంలో విధులకు హాజరై నిరంతరం రోగులకు అందుబాటులో ఉండాలని వారు కోరారు.
ఆసుపత్రిలో టీబీ రోగులకు సకాలంలో మందులు అందుతున్నాయా, మూత్రం, రక్త పరీక్షలకు అవసరమైన ప్రయోగశాల పరికరాలు అందుబాటులో ఉన్నాయా అనే అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలంలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యవసాయ పొలాల్లో పనిచేసే రైతులు, కూలీలకు పాముకాటు ప్రమాదాలపై అవగాహన కల్పించడంతో పాటు పాముకాటు సంభవించినప్పుడు అందించాల్సిన ప్రథమ చికిత్సపై గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు సముద్రాల నగేష్, రాష్ట్ర నాయకులు చెనమోని రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కుకూడాపు రామకృష్ణ, సీనియర్ నాయకులు రమణారావు, జిల్లా నాయకులు శివర్ల రమేష్, గొడుగు శ్రీనివాస్, వనం శేషు, కట్ట సైదులు, తీదేడు ఉపసర్పంచ్ వెంకటయ్య, ఎం.ఎస్. సైదులు, జక్కుల రమేష్, బొడ్డు మహేష్, గుండ్లపల్లి లక్ష్మణ్, పాలకూర రాజు, గజ్జి అభినవ్, మొగిలమోని మల్లేష్, మొగిలమోని రవి, గడ్డి సైదులు, శివర్ల నగేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినాయక మండపాలకు పోలీసుల అనుమతి తప్పనిసరి

●జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్




**మిడ్జిల్,సెప్టెంబర్ 11, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో ):**
వినాయక చవితి సందర్భంగా జిల్లాలో గణపతి మండపాలు ఏర్పాటు చేసి ఉత్సవాలు నిర్వహించే నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ శాఖ అనుమతి పొందాలని జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ తెలిపారు. మండపం ఏర్పాటు ప్రదేశం, నిమజ్జనం తేదీ, సమయం, ప్రదేశం, వాహనం వివరాలతో పాటు కమిటీ సభ్యులు, వాలంటీర్ల వివరాలను పోలీస్ శాఖ ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. విగ్రహాల తరలింపు సమయంలో విద్యుత్ తీగలు, ట్రాఫిక్, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు పాటించాలని, మండపాల వద్ద విద్యుత్, అగ్నిప్రమాదాల నివారణకు భద్రతా చర్యలు చేపట్టాలని ఎస్పీ సూచించారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించాలని, ప్రభుత్వ నిబంధనలకు లోబడి ప్రశాంతంగా ఉత్సవాలు నిర్వహించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112కు సమాచారం అందించాలని తెలిపారు.

## కబడ్డీలో ఇందిరా హైస్కూల్ విజయకేతనం






●ఉప్పల్ మండల స్థాయి అండర్-17 బాలుర కబడ్డీ పోటీల్లో ప్రథమ స్థానం

**నాచారం, సెప్టెంబర్ 11 (నేటి దర్శిని):**
స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 70వ ఉప్పల్ మండల స్థాయి కబడ్డీ క్రీడా పోటీల్లో నాచారంలోని ఇందిరా హైస్కూల్ అండర్-17 బాలుర జట్టు విజేతగా నిలిచింది. నాగోల్‌లోని సంస్కృతి వరల్డ్ స్కూల్లో రెండు రోజుల పాటు జరిగిన ఈ క్రీడా పోటీల్లో సుమారు 50 జట్లు పాల్గొన్నాయి. హోరాహోరీగా సాగిన పోటీల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన ఇందిరా హైస్కూల్ జట్టు విజయం సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. విజేతలకు బహుమతుల ప్రదాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా, ఇండియన్ నేవీ మాజీ సైనికుడు మామిడాల సంతోష్ రెడ్డి, తీన్మార్ మల్లన్న సతీమణి మమత పాల్గొన్నారు. అలాగే జోనల్ సెక్రటరీ శంకర్ నాయక్, పద్మావతి, పీడీ అంజలి, ఇందిరా హైస్కూల్ పీఈటీ శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఇందిరా హైస్కూల్ విద్యార్థుల క్రీడా ప్రతిభను పలువురు అభినందించారు. విద్యతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించడం అభినందనీయమని పేర్కొన్నారు.

## నేటి దర్శిని కథనాలతో కదిలిన యంత్రాంగం..

# కల్తీ పన్నీర్‌కు అడ్డుకట్ట

● అనలాగ్ (కల్తీ) పన్నీర్ నిషేధిస్తూ గెజిట్ విడుదల
●కల్తీ పన్నీర్ దందాపై వరుస కథనాలు, అధికారుల దృష్టికి అక్రమ సరఫరా కేంద్రాలు
●సికింద్రాబాద్ నుంచి తిరుమలగిరి, కుషాయిగూడ, హబ్సిగూడ, మేడిపల్లి వరకు వెలుగులోకి తెచ్చిన వ్యవహారం..
●ప్రభుత్వం స్పందించడంతో కల్తీ పన్నీర్‌పై కఠిన చర్యలు
●కల్తీ పన్నీర్ వ్యవహారంలో ప్రభుత్వం స్పందించడంపై జర్నలిస్టుల హర్షం























మహిళా జర్నలిస్టుపై దాడికి తెగపడ్డ దృశ్యం


O/o Commissioner, Telangana
Standards Authority for Food and
Essential drugs (TG SAFE)

No. 07/FSS/TG SAFE/2026 Dated: 11.09.2026

// PRESS NOTE //

Sub: Food Safety and Standards Act, 2006 – Prohibition of manufacture, processing, storage, distribution, transportation and sale of analogue /non-dairy paneer being manufactured, stored, distributed or sold as "Paneer" or otherwise – Order Notified in official gazette – Issued.

>>> <<<

It is to inform that In exercise of the powers conferred under clause (a) of Sub-section (2) of Section 30 of Food Safety and Standards Act, 2006 and in the interest of public health, Commissioner of Food Safety, Telangana State issued orders prohibiting the manufacture, processing, packing, storage, distribution and sale of non-dairy/artificial paneer/analogue paneer in any form throughout the State of Telangana for a period of one year with immediate effect from 10.09.2026. The order is notified in the official gazette bearing No 807 Dated 10.09.2026

The copy of the gazette notification is enclosed herewith. Hence, the same may be published in the Print and electronic Media for dissemination of information to the general public.

Sd/-
Commissioner
Telangana Standards Authority
for Food and Essential drugs (TG SAFE)

Copy submitted to:-
The Peshi of Commissioner, Telangana Standards Authority for Food and Essential drugs


మహిళ జర్నలిస్టు నుండి దౌర్జన్యంగా ఫోన్ లాక్కున్న దృశ్యం


జర్నలిస్టుపై దాడి చేస్తున్న దృశ్యం

**హైదరాబాద్, సెప్టెంబర్11 (నేటి దర్శిని):** ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న కల్తీ పన్నీర్ దందాను వెలుగులోకి తీసుకురావడంలో నేటి దర్శిని దినపత్రిక చేసిన నిరంతర కృషి ఫలించింది. నేటి దర్శిని దినపత్రిక వరుస కథనాలతో అనలాగ్ (కల్తీ) పన్నీర్ దందా ప్రభుత్వ దృష్టికి వెళ్లింది. దీంతో అనలాగ్ పన్నీర్‌ను నిషేధిస్తూ ప్రభుత్వం గెజిట్ విడుదల చేసేలా చర్యలు చేపట్టడంలో నేటి దర్శిని విలేకరి బొడికె వాణి కీలక పాత్ర పోషించారు. సహచర విలేకరులు గౌటి రామకృష్ణ, గంగి కృష్ణ, సతీష్‌లతో కలిసి కల్తీ పన్నీర్ తయారీ, ప్యాకింగ్, సరఫరాకు సంబంధించిన పలు అంశాలను పరిశోధనాత్మక కథనాల ద్వారా ప్రజల ముందుకు తీసుకువచ్చారు. పలు ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ విక్రయాలు, సరఫరా తీరును సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి దాడులు జరిగేలా సమాచారం అందించారు.

### అధికార యంత్రాంగాన్ని కదిలించిన కథనాలు

సికింద్రాబాద్, తిరుమలగిరి, మేడిపల్లి, హబ్సిగూడ తదితర ప్రాంతాల్లో కల్తీ పన్నీర్ విక్రయాలు, సరఫరాపై సమాచారం సేకరించిన జర్నలిస్టులు సంబంధిత పోలీసు, ఫుడ్ సేఫ్టీ అధికారులకు వివరాలు అందించినట్లు తెలిపారు. ఎక్కడ తయారు చేస్తున్నారు.? ఎక్కడ ప్యాకింగ్ చేస్తున్నారు.? ఏ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు.? అనే అంశాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా హబ్సిగూడ వీధి నంబర్ 8లో రోడ్డుపైనే పన్నీర్ ప్యాకింగ్ చేస్తున్నారన్న సమాచారాన్ని కూడా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు నలుగురు జర్నలిస్టులు పేర్కొన్నారు. అయితే సకాలంలో స్పందన లేకపోవడంతో పరిస్థితి మరింత తీవ్రమైందని కల్తీ పన్నీర్ మాఫియా సభ్యులు తమ అక్రమ దందాను అడ్డుకుంటున్నారని జర్నలిస్టులపైనే దాడులు చేశారని పేర్కొన్నారు.

### ప్రభుత్వం సీరియస్.. కల్తీకి చెక్

కల్తీ ఆహార పదార్థాలపై వస్తున్న ఫిర్యాదులు, మీడియా కథనాల నేపథ్యంలో పోలీసు, ఫుడ్ సేఫ్టీ యంత్రాంగం వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు తెలిపారు. ఉన్నతాధికారుల దృష్టికి విషయం వెళ్లడంతో కల్తీ పన్నీర్ సరఫరాపై చర్యలు ముమ్మరమయ్యాయని పేర్కొన్నారు. కల్తీ పన్నీర్‌పై నియంత్రణకు ప్రభుత్వ పై స్థాయిలో చర్యలు చేపట్టడం ప్రజా ఆరోగ్య పరిరక్షణలో కీలక పరిణామమని గౌటి రామకృష్ణ, బొడికే వాణి, గంగి కృష్ణ, సతీష్ జర్నలిస్టులు అభిప్రాయపడ్డారు. కల్తీ పన్నీర్ సరఫరాకు అడ్డుకట్ట వేయడంలో అధికార యంత్రాంగం మరింత కఠినంగా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు.

### కల్తీని ప్రశ్నిస్తే జర్నలిస్టులపైనే కేసులా.?

ఒకవైపు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఆ నలుగురు జర్నలిస్టులు కల్తీ ఆహారంపై వరుస కథనాలు రాయడంతో పాటు, అధికారులకు సమాచారం అందిస్తుంటే, మరోవైపు తమపైనే కేసులు నమోదు కావడం బాధాకరమని నలుగురు జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేశారు. హబ్సిగూడ వీధి నెంబర్ 8 లో కల్తీ పన్నీర్ సరఫరా, రోడ్డు పక్కన ప్యాకింగ్ జరుగుతోందన్న సమాచారాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన నేపథ్యంలోనే కల్తీ పన్నీర్ సరఫరాదారుల విషయాలను తీసుకువచ్చి జర్నలిస్టుల పైననే దాడులు చేయడంతో పాటు ఆర్థిక రాజకీయ బలాన్ని ఉపయోగించి తమపై కేసులు నమోదు చేయించారని వారు పేర్కొన్నారు.! కల్తీ వ్యవహారాన్ని ప్రశ్నించాల్సిన ఓయూ పోలీసులు జర్నలిస్టులపై కేసులు నమోదు చేయడం పట్ల ప్రజల్లోనూ చర్చ జరుగుతోందని వారు పేర్కొన్నారు. కల్తీ పన్నీర్ మాఫియా సభ్యులు జర్నలిస్టులపై దాడి చేయడం మహిళా జర్నలిస్ట్ అని చూడకుండా బోడికే వానిపై అమానుషంగా దాడి చేయడంతో పాటు అసభ్య పదజాలాలతో దూషించి బలవంతంగా ఫోన్ లాక్కోవడం జరిగిందని, ఆ వీడియోలు సోషల్ మీడియాలో ప్రచారం కావడంతో పోలీసు ఉన్నత అధికారులు సైతం ఆ వీడియోలని చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. జర్నలిస్టులపైనే దాడి చేసి వారిపైనే కేసులు పెట్టించారు అంటే ఇక కల్తీ పన్నీర్ మాఫియా బలం ఎంత గట్టిగా ఉందో ఉన్నత అధికారులకే తెలియాలి. అయితే ఈ వ్యవహారంపై సంబంధిత పోలీసు అధికారుల వివరణ కూడా వెలుగులోకి రావాల్సిన అవసరం ఉంది.

### కేసులు పెట్టినా.. ప్రజా ఆరోగ్య పోరాటం ఆగదు

కల్తీ పన్నీర్ వ్యవహారం వెలుగులోకి రావడంతో పోలీసు ఉన్నతాధికారులు, ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవడంపై గౌటీ రామకృష్ణ, బొడికే వాణి, గంగి కృష్ణ, సతీష్ జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యం కోసం తాము చేసిన కృషికి ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించడం సంతోషకరమని తెలిపారు.

అయితే కల్తీని వెలుగులోకి తీసుకొచ్చిన జర్నలిస్టులను అధికారులు ఇబ్బందులకు గురిచేసే పరిస్థితులు ఏర్పడటం బాధాకరమన్నారు. పోలీసు శాఖ, ఫుడ్ సేఫ్టీ అధికారులు సహకరిస్తే భవిష్యత్తులో మరిన్ని కల్తీ ఆహార కేంద్రాలను వెలుగులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. కల్తీ ఆహారంపై పోరాటం ఒక్క శాఖ బాధ్యత కాదని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు మీడియా, పోలీసు, ఫుడ్ సేఫ్టీ, ప్రభుత్వం సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉంది. కల్తీ దందా వెనుక ఎవరున్నా, ఎంతటి పలుకుబడి ఉన్నా చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


# హైకోర్టు ఆదేశాలకే టౌన్ ప్లానింగ్ అధికారుల తిలోదకాలు

**●రిట్ పిటిషన్లు ఉన్నా నిర్మాణ పనులు యథేచ్ఛగా.. పూర్తిచేసి ప్రారంభిస్తున్నా పట్టించుకోని అధికారులు**

**●అక్రమ నిర్మాణాలపై ప్రజల ఫిర్యాదులు బుట్టదాఖలు.. కోర్టు పరిధిలోని నిర్మాణాలపైనా మౌనం ఎందుకు.?**

**●అమీర్‌పేట సర్కిల్‌లో డీసీ, ఏసీపీ, సెక్షన్ అధికారుల బాధ్యతారాహిత్యంపై చర్యలు ఎప్పుడు.?**





**హైదరాబాద్, సెప్టెంబర్11 (నేటి దర్శిని):** గ్రేటర్ హైదరాబాద్‌లో అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు తమ బాధ్యతలను విస్మరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజలు ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవడం ఒక ఎత్తయితే.. అక్రమ నిర్మాణాలపై న్యాయస్థానాల్లో రిట్ పిటిషన్లు కొనసాగుతున్నప్పటికీ నిర్మాణ పనులు యథేచ్ఛగా కొనసాగుతుండటం, నిర్మాణాలు పూర్తి చేసుకొని అక్రమ నిర్మాణాలు వినియోగంలోకి రావడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కోర్టు పరిధిలో ఉన్న నిర్మాణాలను పూర్తి చేసి, ప్రారంభించినా టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు స్పందించడం లేదనే ప్రశ్నలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. అమీర్‌పేట పరిధిలోని బికేగూడ ప్రాంతంలో ప్లాట్ నెంబర్.7-1-401/ఎ/8, సర్వే నంబర్.64/ఎ , నిర్మాణానికి సంబంధించి వివాదం నెలకొన్న నేపథ్యంలో టౌన్ ప్లానింగ్ అధికారుల వ్యవహారశైలిపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అక్రమ నిర్మాణాలపై న్యాయపరమైన చర్యలు, రిట్ పిటిషన్లు వంటి అంశాలు ఉన్నప్పుడు అమీర్ పేట సర్కిల్ అధికారులు నిబంధనల ప్రకారం వ్యవహరించాల్సి ఉంటుంది. అయితే నిర్మాణ పనులు జరుగుతున్న వాటిని అడ్డుకోవడంలో టౌన్ ప్లానింగ్ ఏసీపీ, సెక్షన్ ఆఫీసర్ అధికారులు ఎందుకు విఫలమయ్యారన్నది సమాధానం చెప్పాలని స్థానికులు పేర్కొంటున్నారు.
జిహెచ్ఎంసి అనుమతి నిబంధనల ప్రకారం మంజూరైన ప్లాన్‌కు అనుగుణంగానే నిర్మాణం చేపట్టాలి. ఉల్లంఘనలు ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అనుమతి లేకుండా లేదా మంజూరైన ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టే వారిపై చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి గతంలోనే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

### ఫిర్యాదులకు విలువ లేదా?

ప్రజలు ఫిర్యాదులు చేస్తే వాటిని పరిశీలించి వాస్తవ పరిస్థితిని నిర్ధారించి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుంది. కానీ ఫిర్యాదులు పట్టించుకోకుండా నిర్మాణాలు ముందుకు సాగితే.. అధికారుల పర్యవేక్షణ ఎక్కడ.? తనిఖీలు ఎక్కడ.? చర్యలు ఎక్కడ.? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అమీర్పేటలో జరుగుతున్న భారీ అక్రమ నిర్మాణానికి అక్రమ సెల్లా అక్రమ అంతస్తులు ఉన్నాయని అధికారులకు ఫిర్యాదులు వచ్చిన మామూళ్లు తీసుకొని వదిలేసారని ఆరోపణలు ఉన్నాయి.
జిహెచ్ఎంసిలో టౌన్ ప్లానింగ్ విభాగంలో డీసీ, ఏసీపీ తదితర అధికారులకు బాధ్యతలు ఉన్నట్లు ఉన్న కనీస చర్యలు లేవని ప్రజలు మండిపడుతున్నారు.

### కోర్టు ఆదేశాలకే విలువ లేకపోతే.?

ప్రజల ఫిర్యాదులను పట్టించుకోకపోవడం ఒక సమస్య అయితే.. న్యాయస్థానాల పరిధిలో ఉన్న అంశాల్లో కూడా అధికారులు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు రావడం మరింత తీవ్రమైన విషయం. కోర్టు ఆదేశాలను ఎవరు ఉల్లంఘించినా చట్టపరమైన పరిణామాలు తప్పవు. అలాంటి పరిస్థితి రాకముందే అధికారులు వాస్తవాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. హైకోర్టు ఆదేశాలనే టౌన్ ప్లానింగ్ అధికారులు లెక్కచేయకపోతే ఇక సామాన్యుడి ఫిర్యాదుకు విలువ ఎక్కడ.? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులే మౌనం వహిస్తే అక్రమ నిర్మాణాలపై నియంత్రణ ఎలా సాధ్యమవుతుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

అమీర్‌పేట సర్కిల్ పరిధిలోని సంబంధిత నిర్మాణంపై డిప్యూటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ, సెక్షన్ అధికారుల స్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఫిర్యాదులు అందిన తేదీలు, అధికారులు చేసిన తనిఖీలు, జారీ చేసిన నోటీసులు, తీసుకున్న చర్యలు, కోర్టు వ్యవహారం వంటి అంశాలపై రికార్డులను పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల అక్రమ నిర్మాణాలు పూర్తయ్యే పరిస్థితి వస్తే.. తర్వాత వాటిపై చర్యలు తీసుకోవడం మరింత క్లిష్టంగా మారుతుంది. అందుకే నిర్మాణం పూర్తయ్యే వరకు వేచి చూడకుండా, నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు తేలితే తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని లేనిపక్షంలో సర్కిల్ పరిధిలో డిప్యూటీ కమిషనర్ ఎసిపి సెక్షన్ ఆఫీసర్లపై చట్టపరమైన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

**●తహసీల్దార్‌కు బీజేపీ నాయకుల వినతి పత్రం**



**చింతపల్లి, సెప్టెంబర్ 11 (నేటి దర్శిని):** తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవాన్ని సెప్టెంబర్ 17న అధికారికంగా నిర్వహించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ చింతపల్లి మండల అధ్యక్షులు సముద్రాల నగేష్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు శుక్రవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ విమోచన దినోత్సవానికి చారిత్రక ప్రాధాన్యత ఉందని, సెప్టెంబర్ 17న ప్రభుత్వ ఆధ్వర్యంలో అధికారికంగా వేడుకలు నిర్వహించి తెలంగాణ ప్రజల పోరాట చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియజేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చెనమోని రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కుకుడపు రామకృష్ణ, శివర్ల రమేష్, సీనియర్ నాయకులు రమణారావు, వెంకటయ్య, కట్ట సైదులు, వనం శేషు, బొడ్డు మహేష్, గొడుగు శ్రీనివాస్, ఎం.ఎస్. సైదులు, గుండ్లపల్లి లక్ష్మణ్, జక్కుల రమేష్, పాలకూర రాజు, గజ్జి అభినవ్, మొగిమోని మల్లేష్, మొగిలమోని రవి, శివర్ల నగేష్, కుందేళ్ల చెన్నయ్య, గడ్డి సైదులు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవరకొండ నూతన సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్ తియాన్ మావి ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా విజిలెన్స్ సభ్యులు యేకుల అనిత సురేష్



**దేవరకొండ, సెప్టెంబర్ 11 ( నేటి దర్శిని):** దేవరకొండ రెవెన్యూ డివిజన్ నూతన సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కరోలిన్ చింగ్ తియాన్ మావి ని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు యేకుల అనిత సురేష్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. దేవరకొండలోని రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో నూతన సబ్ కలెక్టర్‌ను కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని ప్రజా సమస్యలను సబ్ కలెక్టర్‌తో క్షేత్రస్థాయి విషయాలను చర్చించారు. డివిజన్‌లో ప్రజ ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక పాలనలో ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించాలని కోరారు. దీనికి సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్ తియాన్ మావి స్పందిస్తూ, డివిజన్ అభివృద్ధికి, ప్రజా సమస్యల త్వరితగతిన పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి ఎస్సీ విభాగం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ యేకుల రాజారావు, చేపూరి మురళి పాల్గొన్నారు.

# జలసాధన సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయండి

**● టి జి శ్రీనివాస్, పెండింగ్ ప్రాజెక్టుల సాధన జేపీసీ షాద్ నగర్ కన్వీనర్**



**రంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 11(నేటి దర్శిని):** నాగర్ కర్నూల్ పట్టణంలోని గాంధీ పార్క్‌లో సెప్టెంబర్ 12వ తేదీన నిర్వహించనున్న జలసాధన సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల సాధన జేఏసీ షాద్ నగర్ కన్వీనర్ టి జి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేపు నిర్వహించనున్న జలసాధన సత్యాగ్రహ దీక్షకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, రైతులు, మేధావులు, తెలంగాణ ఉద్యమకారులను ఆహ్వానించడం జరిగిందన్నారు. ఇది ఏ ఒక్క రాజకీయ పార్టీ సమస్య కాదని, ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలందరి సమస్య అని ఆయన అన్నారు. పాలమూరు ప్రాంతానికి రావాల్సిన సాగునీటిని కాపాడుకోవడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయించుకోవడం కోసం ప్రజలందరూ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. పాలమూరు లిఫ్ట్ ఇరిగేషన్ నీటిని నల్లగొండ వైపు మళ్లించే విధంగా ఉన్న డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పాలమూరు--రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో అత్యంత కీలకమైన లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అమలు జరిగితే పాలమూరు ప్రాంతానికి సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉందన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి, జిల్లాను సస్యశ్యామలం చేసే వరకు అన్ని రాజకీయ పార్టీలను, ప్రజా సంఘాలను కలుపుకొని పెండింగ్ ప్రాజెక్టుల సాధన జేఏసీ ఆధ్వర్యంలో నిరంతరం ఉద్యమిస్తామని టీజీ శ్రీనివాస్ స్పష్టం చేశారు. కాబట్టి రేపు నాగర్ కర్నూల్ పట్టణంలోని గాంధీ పార్క్‌లో నిర్వహించే జలసాధన సత్యాగ్రహ దీక్షకు రైతులు, మేధావులు, తెలంగాణ ఉద్యమకారులు, ప్రజా సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.....

## గెజిటెడ్ అధికారుల దీర్ఘకాలిక సమస్యలను సెప్టెంబర్ 18లోగా పరిష్కరించాలి

**● సీఎస్‌కు టీజీఓస్ రాష్ట్ర అధ్యక్షుడి వినతి**



**హైదరాబాద్, సెప్టెంబర్ 11 (నేటి దర్శిని):** తెలంగాణ గెజిటెడ్ అధికారుల దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ టీజీఓస్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఏలూరి శ్రీనివాసరావు అన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుని కలిసి వినతిపత్రం సమర్పించారు. సెప్టెంబర్ 18వ తేదీలోగా గెజిటెడ్ అధికారుల సమస్యలకు పరిష్కారం చూపాలని ఆయన సీఎస్‌ను కోరారు. గెజిటెడ్ అధికారుల ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, పెండింగ్ అంశాలను సీఎస్ దృష్టికి తీసుకెళ్లి, వాటిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఏలూరి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో హైదరాబాద్ టీజీఓస్ అధ్యక్షుడు ఎం.బి. కృష్ణయాదవ్, రంగారెడ్డి టీజీఓస్ అధ్యక్షుడు డా. కె. రామారావు, డీఏఓస్ రాష్ట్ర అధ్యక్షుడు షౌకత్ హుస్సేన్ పాల్గొన్నారు. గెజిటెడ్ అధికారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని వారు కోరారు.

# మంత్రి సమక్షంలో ఆత్మకూర్ అభివృద్ధి అంశాలపై చర్చ

**● ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సమక్షంలో వ్యవసాయ శాఖ మంత్రిని కలిసిన పీఏసీఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి**



**ఆత్మకూర్ సెప్టెంబర్ 11 (నేటి దర్శిని):** ఆత్మకూర్ పీఏసీఎస్ చైర్మన్‌యాస లక్ష్మారెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో ఆలేరు నియోజకవర్గ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆత్మకూర్ ప్రాంతానికి సంబంధించిన వ్యవసాయ, రైతుల సమస్యలు, సహకార రంగానికి సంబంధించిన అంశాలపై చర్చించినట్లు తెలిపారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా నాయకులు వివరించారు. నియోజకవర్గంలోని రైతులకు మరింత ప్రయోజనం చేకూరేలా అవసరమైన సహకారం అందించాలని కోరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధయ్య గౌడ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, ఆత్మకూర్ పట్టణ ఎన్ఎస్‌యూఐ నాయకులు పైల్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంయుక్త మీనన్ బర్త్ డే టీజర్ విడుదల..

## - వీరనారి అవతారం లుక్‌కు ఫిదా అవుతున్న ఫ్యాన్స్!



నిఖిల్ హీరోగా తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక పాన్ ఇండియా చిత్రం 'స్వయంభు' పై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాలో సంయుక్త, నభా నటేశ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ నిర్మిస్తున్న ఈ చిత్రం దాదాపు రెండేళ్లుగా షూటింగ్ జరుపుకుని ఇటీవలే చిత్రీకరణ పూర్తి చేసుకుంది. ఈ రోజు సంయుక్త మీనన్ బర్త్ డే సందర్భంగా 40 సెకన్ల టీజర్ విడుదల చేశారు. ఇందులో వీరనారి పాత్రలో సంయుక్త కనిపించిన తీరు, కత్తి యుద్ధాలు చేసిన విధానం ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.ఇప్పటివరకు గ్లామర్, ఎమోషనల్ పాత్రల్లో కనిపించిన సంయుక్త.. 'స్వయంభు'లో మాత్రం పూర్తి భిన్నమైన అవతారంలో కనిపించబోతున్నట్లు టీజర్ స్పష్టం చేస్తోంది. 'స్వయంభు' కథ చారిత్రక నేపథ్యంలో సాగనున్నట్లు టీజర్‌ను చూస్తే అర్థమవుతోంది. రాజ్యాలు, అంతర్యుద్ధాలు, ప్రజలను కాపాడేందుకు జరిగే పోరాటాలు, వీరత్వంతో కూడిన సన్నివేశాలతో సినిమాను భారీ స్థాయిలో తెరకెక్కించినట్లు తెలుస్తోంది.ఈ నేపథ్యంలో సంయుక్త పోషిస్తున్న పాత్రకు కూడా కథలో కీలకం కానుంది. చేతిలో కత్తి పట్టుకుని యుద్ధరంగంలో పోరాడుతున్న ఆమె సన్నివేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వీరనారి గెటప్‌లో సంయుక్త లుక్‌కు అభిమానుల నుంచి మంచి స్పందన వస్తోంది. మరో హీరోయిన్ నభా నటేశ్ కూడా ఈ సినిమాలో యువరాణి పాత్రలో కనిపించనుంది. ఆ మధ్య విడుదలైన టీజర్‌లో ఆమె లుక్ కూడా రాజసం ఉట్టిపడేలా ఉంది. చారిత్రక నేపథ్యానికి తగ్గట్టుగా రూపొందించిన సెట్స్, వస్త్రధారణ, పాత్రల లుక్స్ సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి. నిఖిల్ కూడా తన కెరీర్‌లో ఇంతకు ముందు చేయని తరహా పాత్రలో కనిపించనున్నట్లు టీజర్ ద్వారా తెలుస్తోంది. భారీ యాక్షన్ సన్నివేశాలతో పాటు భావోద్వేగాలకు కూడా సినిమాలో ప్రాధాన్యత ఉన్నట్లు కనిపిస్తోంది. కమెడియన్ సునీల్ ఈ సినిమాలో పూర్తిగా భిన్నమైన పాత్రలో కనిపించనున్నారు. ఆయన పాత్ర ఎలా ఉండబోతుందనేది ఆసక్తిని కలిగిస్తోంది. చారిత్రక నేపథ్యానికి భారీ యాక్షన్, విజువల్స్, డ్రామాను జోడించి సినిమాను రూపొందించినట్లు కనిపిస్తోంది.



ట్రెడిషనల్ లుక్‌లో అదరగొట్టిన 'బేబి' బ్యూటీ వైష్ణవి చైతన్య..!

# ప్రభాస్ 'ఫౌజీ' వాయిదా?

## 'స్పిరిట్' విడుదలపై పడనున్న ప్రభావం!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న సినిమాల విడుదల తేదీలకు సంబంధించి సోషల్ మీడియాలో తాజాగా రకరకాల ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'ఫౌజీ' సినిమాను తొలుత డిసెంబర్ 3, 2026న విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేసిన సంగతి తెలిసిందే. అయితే షూటింగ్ మరియు పోస్ట్ ప్రొడక్షన్ పనుల ఆలస్యం కారణంగా ఈ చిత్రాన్ని 2027 మార్చికి వాయిదా వేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. దీనిపై చిత్ర యూనిట్ నుంచి ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.అయితే ఒకవేళ 'ఫౌజీ' విడుదల తేదీ మార్చికి మారితే, అది ప్రభాస్ ఇతర సినిమాల షెడ్యూల్‌పై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. ముఖ్యంగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ నటించనున్న భారీ బడ్జెట్ సినిమా 'స్పిరిట్'ను మార్చి 5, 2027న విడుదల చేసేలా ఇదివరకే షెడ్యూల్ ప్రకటించారు. 'ఫౌజీ' డేట్ మారుతుందనే ప్రచారం నేపథ్యంలో 'స్పిరిట్' విడుదల కూడా వాయిదా పడుతుందనే టాక్ వినిపిస్తోంది. అయితే, దీనిపై ఎలాంటి అధికారిక స్పష్టత లేదు. నిర్మాణ సంస్థల నుంచి తుది నిర్ణయం వెలువడితేనే ఈ డేట్లపై పూర్తి క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

# అలా కనిపించడమే నా లక్ష్యం

కేవలం అందంతో మాత్రమే కాకుండా నటనతో ప్రేక్షకుల మనసుల్ని గెలవాలన్నదే తన లక్ష్యం అంటున్నది కన్నడభామ ఆషికా రంగనాథ్. ఈ గురువారం 'సర్దార్ 2' సినిమా ద్వారా పాన్ ఇండియా ప్రేక్షకులను పలకరించింది ఈ అందాలభామ. పాత్రల ఎంపిక గురించి ఆషికా మాట్లాడుతూ 'సినీరంగంలోకి ప్రవేశించిన రెండుమూడేళ్లకే తెలుగులో అవకాశాలు వచ్చాయిఆ టైమ్‌లో ఎలాంటి పాత్రలను ఎంచుకోవాలో కూడా నాకు తెలియదు. వచ్చిన ప్రతి సినిమాకూ ఓకే చెప్పాను. ఇప్పుడు నాలో పరిపక్వత వచ్చింది. స్టార్ హీరోల పక్కన మెరవడం కంటే, ప్రాధాన్యత ఉన్న పాత్రల్లో నటించడానికే ఆసక్తిగా ఉన్నా. కథ విన్నప్పుడు అందులో నా పాత్ర, ప్రేక్షకులపై దాని ప్రభావం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని సినిమాలకు ఓకే చెబుతున్నాను. నటించిన ప్రతి సినిమాలోనూ కొత్తగా కనిపించడమే నా లక్ష్యం' అంటూ చెప్పుకొచ్చింది అషికా రంగనాథ్.




# త్రివిక్రమ్ క్రేజీ ప్లాన్..

## తెలుగులోకి 'హనుమాన్ అంశ్'!




ఆధ్యాత్మిక గురువు నీమ్ కరోలి బాబా జీవితం ఆధారంగా తెరకెక్కిన సంచలన చిత్రం 'హనుమాన్ అంశ్' బాలీవుడ్‌లో కలెక్షన్లతో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. అయితే ఇంతటి ఘనవిజయం సాధించిన సినిమా తెలుగులోకి రాబోతున్నట్లు తెలుస్తుంది. హిందీ బెల్ట్‌లో ఘన విజయం సాధించి ప్రేక్షకాదరణ పొందిన ఈ చిత్రాన్ని, టాలీవుడ్ ప్రముఖ అగ్ర దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తెలుగులో విడుదల చేసే బాధ్యతలను తీసుకున్నట్లు సమాచారం.ఈ విషయాన్ని చిత్ర నిర్మాత నమ్రతా సింగ్ స్వయంగా వెల్లడించారు. భక్తి, దైవిక అంశాలతో రూపొందిన ఈ బయోపిక్ డ్రామాను తెలుగులోనూ అదే స్థాయిలో విజయవంతం చేసేందుకు త్రివిక్రమ్ చొరవ తీసుకోవడం విశేషం. తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ భక్తి చిత్రాలను విశేషంగా ఆదరిస్తుంటారు కాబట్టి, 'హనుమాన్ అంశ్' తెలుగు వెర్షన్‌పై అటు ఆధ్యాత్మిక వర్గాల్లో, ఇటు సినీ పరిశ్రమలో భారీ అంచనాలు నెలకొన్నాయి. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక విడుదల తేదీ వెలువడనుంది.

# డిసెంబర్‌లో వస్తున్న వృషకర్మ



నాగచైతన్య కథానాయకుడిగా నటిస్తున్న మిథికల్ థ్రిల్లర్ 'వృషకర్మ'. కార్తీక్ దండు దర్శకుడు. బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ నిర్మాతలు. మైథాలజీ, మిస్టరీ, థ్రిల్లర్ అంశాల కలబోతగా భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రాన్ని డిసెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సందర్భంగా గురువారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ చిత్రంలో నాగచైతన్య ట్రెజర్ హంటర్‌గా పవర్‌ఫుల్ పాత్రలో కనిపించబోతున్నారు. ఆయన మేకోవర్ సరికొత్తగా ఉంటుందని చెబుతున్నారు. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉందని, అత్యుత్తమ ప్రమాణాలతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని మేకర్స్ తెలిపారు. మీనాక్షి చౌదరి, స్పర్ష్ శ్రీవాస్తవ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: అజనీష్ బి లోక్‌నాథ్, దర్శకత్వం: కార్తీక్ దండు.

Published and Owned By Katta Hima Pavani Published at H.No:4-8-301/34SP, Sathya Nagar Colony, Hayath Nagar, Ranga Reddy, Telangana-501505. Printed at Smilys Online 6-7-48, Vanasthalipuram Shopping Complex, Ranga Reddy District, Telangana-500070, Editor: Katta Hima Pavani, PRGI NO: TGTEL/25/A0471, Phone: 94920 33365